


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






పత్రికా స్వేచ్ఛ మూల స్తంభం

మంత్రి అచ్చెన్న శుభాకాంక్షలు


- వివరాలు 3 లో.



## నిశ్చితార్థ వేడుకలకు సీఎం చంద్రబాబు

హైదరాబాద్‌లో టాలీవుడ్ నిర్మాత బండ్ల గణేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి ముఖ్యఅతిథులుగా హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

## విద్యారంగంలో లోకేష్ మార్క్!




విజనరీకి, ప్రిజనరీకి తేడా వారు చేసే పనుల్లో స్పష్టమవుతుంది. ప్రజావేదిక అతి తక్కువ ఖర్చుతో నిర్మిస్తే ఇది విజనరీ దూరాలోచన. అదే ప్రజావేదికను కూల్చేయడం ప్రిజనరీ విధ్వంసకర దురాలోచన. విద్యాబుద్ధులు నేర్పే టీచర్లను వైన్ షాపులకు కాపలా పెట్టడం జగన్ మార్క్ పాలన అయితే..అదే టీచర్లను మెరుగైన విద్యావిధానాల అధ్యయనానికి సింగపూర్ పంపించడం లోకేష్ మార్క్ విజన్. టెన్త్‌లో ఉత్తమ ఫలితాలతో సగర్వంగా నిల'బడి' నూతనోత్సాహం నింపిన యువనేత..ఉత్తమ విద్యా విధానాలపై అధ్యయనానికి ఉపాధ్యాయులను విదేశాలకు పంపి వారి గౌరవం పెంచారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మరుగు దొడ్ల ఫొటోలు తీసి అప్ చేయడం, జే బ్రాండ్స్ వైన్ షాపుల వద్ద కాపలాగా ఉంచడం వంటి ఘటనలు ఉపాధ్యాయు లను నొచ్చు కునేలా చేశాయి. మంత్రిగా లోకేష్ బాధ్యతలు చేపట్టిన ఆరంభం లోనే ఆ బాధ్యతలు లేకుండా స్పష్టమైన ఆదేశాలిచ్చారు..అదీ ఉపాధ్యాయులపై గౌరవం అంటే..

## ఓట్ల లెక్కింపునకు కౌంట్‌డౌన్

నేడు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు

అస్సాం, పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంత పుదుచ్చేరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు కీలక ఘట్టానికి చేరుకున్నాయి. ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 29 వరకూ మొత్తం 823 సీట్లలో పోలింగ్ జరుగగా కీలకమైన ఓట్ల లెక్కింపునకు కౌంట్‌డౌన్ మొదలైంది. సోమవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఈ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయోనని దేశ వ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.




## నెల్లూరులోనే మహానాడు

- సీఎం చంద్రబాబు, లోకేష్ నిర్ణయించారు
- స్థల పరిశీలనపై పార్టీకి నివేదిక అందజేస్తాం
- ఒకట్రెండు రోజుల్లో ప్రాంగణంలో పనుల ప్రారంభం
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

3

మహానాడును నెల్లూరులో నిర్వహించాలని చంద్రబాబు, లోకేష్ నిర్ణయించినట్లు దేవాదాయ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి చెప్పారు. మహానాడుకు నెల్లూరు నగరం, కోవూరులో పలుచోట్ల స్థలాలను పరిశీలించామని చెప్పిన ఆయన స్థల పరిశీలనకు సంబంధించి నివేదికను జాతీయ పార్టీకి పంపినట్లు చెప్పారు. ఒకట్రెండు రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయని వివరించారు.




## వేగంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ పనులు

- ముడసర్లోవలో భవన నిర్మాణం
- తాజా అంచనా వ్యయం రూ.183.58 కోట్లు
- వర్షపు నీటి సంరక్షణకు రీచార్జింగ్ పాయింట్లు

దక్షిణ కోస్తా రైల్వేజోన్ కార్యాలయ భవన నిర్మాణం ముడసర్లోవలో శరవేగంగా జరుగుతున్నాయి. 2027 చివరికి దీనిని పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. తొలుత రూ.172 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన పనులను తాజాగా రూ.183.58 కోట్లతో అంచనాలు పెంచారు. పనులను చీఫ్ ఇంజనీర్ పర్యవేక్షిస్తున్నారు.

6



## టెన్త్‌లో మెరిసిన ఉత్తరాంధ్ర కిరణాలు

- 60 మంది టాపర్లకు సత్కారం
- ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- లోకేష్ '100 రోజుల ప్రణాళిక' భేష్
- తల్లిదండ్రులు, హెచ్‌ఎంల ప్రశంసల జల్లు

6



మంత్రి నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన 100 రోజుల ప్రణాళికతో టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు అద్భుత ఫలితాలు సాధించాయి. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాలో 60 మంది టెన్త్ టాపర్లను ఆదివారం ఘనంగా సత్కరించారు. మండలి ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు ఆధ్వర్యంలో విజయనగరం కలెక్టరేట్‌లో కార్యక్రమం జరిగింది. విద్యాశాఖ మంత్రి లోకేష్ పనితీరును తల్లిదండ్రులు, హెచ్‌ఎంలు ప్రశంసించారు.

## ఎండ తీవ్రత.. పిడుగులతో వర్షాలు

- రాష్ట్రంలో విభిన్న వాతావరణం
- నేడు 27 మండలాల్లో వడగాలులు
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
- విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక



4



## బండ్ల గణేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలు
# హాజరైన సీఎం చంద్రబాబు దంపతులు

టాలీవుడ్ నిర్మాత, సినీ నటుడు బండ్ల గణేష్ కుమార్తె జనని నిశ్చితార్థ వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో ఈకార్యక్రమం జరగ్గా కాబోయే దంపతులు చిలుకూరి సూర్య తేజ, జననీలను చంద్రబాబు దంపతులు ఆశీర్వదించారు.



# లోకేష్ చొరవతోనే విద్యార్థుల ప్రభంజనం

- ప్రైవేటుకు పోటీగా ప్రభుత్వ బడుల్లో ఫలితాలు
- కూటమి ఆధ్వర్యంలో విద్యారంగంలో సంచలనాలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యల కారణంగానే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గతంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల ర్యాంకులతో ప్రకటనలు ఇచ్చేవని, ఇప్పుడు నారా లోకేష్‌చొరవతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రభుత్వం ప్రకటనలు ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వపాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా ఉప్పలపాడు ప్రభుత్వ పాఠశాలలో 23 మంది విద్యార్థులకు, వెంపరాల ప్రభుత్వ పాఠశాలలో 32 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. వెంపరాల ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించిన స్మారక కళావేదికను మంత్రి ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఝాన్సీ నాగ వెంకట సాయిశ్రీను సత్కరించారు. రూ.5.10 కోట్ల వ్యయంతో శాంతినగర్ నుంచి ఏలేశ్వరవారిపాలెం వరకు నిర్మించ న బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అదేవిధంగా రూ.1.15 కోట్లతో ఉప్పలపాడు, మైలవరం, వెంపరాలలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అద్దంకి నియోజక వర్గంలో ఆర్డీఎస్ఎస్ పథకం కింద కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు గ్రామాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.

# పారదర్శకంగా ప్రజలకు రెవెన్యూ సేవలు

- రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



నగరం(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి రెవెన్యూ గ్రామంలో గ్రామసభలు పెట్టి రైతుల భూ సమస్యలను తెలుసుకోవడం జరిగిందని రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ఆదివారం నగరం మండలం పూడివాడి స్వర్ణ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్టలతో కలిసి రీ సర్వే పూర్తి చేసిన తర్వాత రాజముద్రతో ముద్రించిన నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి రెవెన్యూ గ్రామంలో గ్రామసభలు పెట్టి రైతుల భూ సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. భూమికి సంబంధించిన సేవలుసరళీకృతం అయ్యాయని, భావితరాల వారు భూ సమస్యలతో ఇబ్బందులు ఉండరాదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే చేపట్టి చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన రెండు వేల రకాల సమస్యలతో అర్జీలను అధ్యయనం చేసి పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రీ సర్వేను సమర్థంగా నిర్వహిస్తూ భూమి దస్త్రాలలో అవకతవకలను పూర్తిగా అరికడుతున్నామన్నారు. 22ఏలో నుంచి పట్టా భూములను తొలగించి రైతులకు పూర్తిగా హక్కు పత్రాలు అందిస్తున్నామని వివరించారు. ఆన్‌లైన్‌లో రెవెన్యూ దస్త్రాల ద్వారా 5 సేవలు గ్రామ సచివాలయాల వద్దనే పొందవచ్చన్నారు. భూమి రిజిస్ట్రేషన్ పూర్తికాగానే ఆన్‌లైన్ ద్వారానే వన్ బీ అడంగల్‌లో రానున్న జూలై నుంచి వాటంతటవే పేర్లు మార్పు జరుగుతాయని వివరించారు. పారదర్శకంగా రెవెన్యూ సేవలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. రూ. 4 కోట్లతో పూడివాడ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తొలుత రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన రెవెన్యూ దస్త్రాల ప్రదర్శన శాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బి.శ్రీదేవి, జిల్లా, డివిజన్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్‌తో
# నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు



- చేనేతలకు ఆదాయం, ఆరోగ్యం కూటమి లక్ష్యం
- త్వరలో యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకొస్తాం
- కుటుంబాలకు మంత్రి సవిత ఆత్మీయ పలకరింపు

సోమందేపల్లి/శ్రీసత్యసాయి(చైతన్యరథం): చేనేతలకు ఏదాదిపాటు అధిక ఆదాయంతో కూడిన ఉపాధికల్పనతో ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్లు చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఉచిత విద్యుత్ పథకంతో నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు కలిగిందన్నారు. రాష్ట్రంలో చేనేత ఉత్పత్తులను పెంచడంతోపాటు నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంగా టెక్స్ టైల్స్ పార్కులు, మెగా, మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన చేనేతలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో అవకాశమిస్తున్నామని వివరించారు. శ్రీసత్యసాయిజిల్లా సోమందే పల్లి మండలం కొత్తపల్లిలో పలువురు చేనేత కుటుంబాలను వారి ఇంటికి వెళ్లి మంత్రి సవిత ఆదివారం పలుకరించారు. చేనేతలకు మంత్రి సవిత స్వయంగా కరెంట్ బిల్లు అందజేశారు. ఉచిత విద్యుత్ పథకం అమలువల్ల కలిగిన లాభాలను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు ఆయా చేనేత కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా తమకు ఆర్థిక మేలు జరిగిందన్నారు. జీరో పేమెంట్ విద్యుత్ బిల్లులను మంత్రికి చూపించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు చేనేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ నేతన్నలకు ఏడాదంతా ఉపాధి కల్పించడంతోపాటు అధిక ఆదాయంతో కూడిన ఆరోగ్య రక్షణకు ప్రాధాన్య మిస్తున్నామని వివరించారు. ఇందుకోసం యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకొస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి సవితను చేనేత కుటుంబాలు ఘనంగా సత్కరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకొల్లులో మంత్రి నిమ్మల పర్యటన
# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పాలకొల్లు(చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని 1 నుంచి 15వార్డుల పరిధిలో సుమారు రూ.3.8 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 'కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వధ్యేయం. అర్హులైన పేదలందరికీ గృహాలు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నాం. వచ్చే జులై నాటికి మిగిలిన లబ్ధిదారులందరికీ టిడ్కో ఇళ్లను అంద జేస్తాం. నియోజకవర్గంలో ఇప్పటివరకు ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి ద్వారా రూ.13కోట్ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందించామని తెలిపారు. ఈపర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం

## వినూత్న ఆలోచనలతో
# గ్రామీణాంధ్రకు మేలు



- మ్యాజిక్ డ్రెయిన్స్‌తో పల్లెల్లో పారిశుధ్య విప్లవం
- గ్రామాల్లో మురుగునీటి సమస్యకు పరిష్కార మార్గం
- సిమెంటు డ్రెయిన్లతో పోలిస్తే 80 శాతం ఆదా
- ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై ప్రశంసలు



అమరావతి(చైతన్యరథం): పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన గ్రామీణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ విప్లవాత్మక ఆలోచనలను అమలు చేస్తున్నారని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలంపిక్ మెడలిస్ట్ పి.వి.సింధు ప్రశం సించారు. పవన్‌కళ్యాణ్ ఆలోచనల నుంచి పురుడు పోసుకున్న మ్యాజిక్ డ్రెయిన్స్ పల్లెల్లో మురుగు సమస్య నివారణలో గేమ్ ఛేంజర్ లాంటిదన్నారు.

ఉప ముఖ్యమంత్రి 20 నెలల పాలన గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ విడుదల చేసిన వీడియో సందేశంలో మ్యాజిక్ డ్రెయిన్స్ లాంటి సరికొత్త విధానాలు అమలు చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. "పాలనా వ్యవహారాలు కొత్తే అయినా వినూత్న కార్యక్రమాలతో ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్నారు. మన దేశంలో మెజారిటీ శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తుంటారు. అయితే గ్రామాల్లో పారిశుధ్యం పెద్ద సవాలుగా ఉంటుంది. సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేక ప్రజలు అపరిశుభ్ర వాతావరణంలో జీవనం సాగిస్తూ ఉంటారు. ఈ సమస్యకు పవన్‌కళ్యాణ్ మ్యాజిక్ డ్రెయిన్స రూపంలో అద్భుత పరిష్కార మార్గాన్ని కనుగొన్నారు. ఇంకుడు గుంతలతో కూడిన డ్రెయిన్లు ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీటిని క్షణాల్లో మాయం చేస్తాయి. మూడంచెల ఫిల్టర్ బెడ్ల ద్వారా శుద్ధి చేయబడిన నీటిని భూగర్భ జలంగా మార్చేస్తాయి. మురుగు నీటి నిల్వ, దుర్వాసన తదితర సమస్యలకు మ్యాజిక్ డ్రెయిన్లు చక్కటి పరిష్కార మార్గమని పేర్కొన్నారు. సాధారణ సిమెంట్ డ్రెయిన్ల నిర్మాణంతో పోలిస్తే మ్యాజిక్ డ్రెయిన్లకు 80 శాతం నిర్మాణ వ్యయం కూడా ఆదా అవుతుంది. గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు పారిశుధ్యాన్ని ఈ మ్యాజిక్ డ్రెయిన్లు పెంపొందిస్తాయి. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించే వెసులుబాటు కల్పిస్తాయన్నా రు. ఇలాంటి ముందు చూపుతో కూడిన వినూత్న కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, పవన్‌కళ్యాణ్ దార్శనికత్వంలో గ్రామీణాంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# పేద పిల్లల చదువుపై రాజకీయం చేస్తారా?

- వైసీపీకి మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్
- విషయం తెలుసుకుని మాట్లాడండి
- ప్రభుత్వ సొమ్ము కాదు.. దాతల సహకారమే
- నెల్లూరు స్కూళ్ల అభివృద్ధిపై వాస్తవాల వెల్లడి
- ఆర్టీఐ ద్వారా వాస్తవాలు తెలుసుకోవాలని హితవు
- గ్రీన్ సిటీ యజ్ఞం నా సొంత బాధ్యత అని వ్యాఖ్య
- కార్పొరేషన్ నిధులు వాడలేదని సమాధానం



నెల్లూరు(చైతన్యరథం): పేద పిల్లల భవిష్యత్తు కోసం స్కూళ్ల ను ఆధునికీకరిస్తుంటే వైసీపీ నేతలు దుష్ప్రచారానికి తెగబడు తున్నారని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ మండిపడ్డారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆదివారం పరిశీలించారు. గచ్చు కాలువ, రామిరెడ్డి కాలువ ఆధునీకరణ పనులతో పాటు, డీఎస్సార్ స్కూల్, వక్ఫ్ బోర్డు స్థలంలో రూ.20 కోట్లతో స్విమ్మింగ్ పూల్ సౌకర్యంతో నిర్మిస్తున్న హైస్కూల్ పనులను ఆయన పర్యవేక్షిం చారు. పొర్లుకట్టపై రూ.1.2 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలపై నిప్పులు చెరిగారు. పేద పిల్లల భవిష్యత్తు కోసం స్కూళ్లను ఆధునికీక రిస్తుంటే ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండిప డ్డారు. విషయం తెలుసుకుని విమర్శలు చేస్తే బాగుం టుందని సూచించారు. రూ.10 కోట్ల సీఎస్ఆర్ నిధులతో డీఎస్ఆర్ కనస్ట్రక్షన్ కంపెనీ మూలాపేట బాలికోన్నత పాఠశాల ను అభివృద్ధి చేస్తుందని స్పష్టం చేశారు. నగరంలో చేపట్టిన గ్రీన్ సిటీ యజ్ఞానికి తన స్నేహితులు, పూర్వ విద్యార్థుల సహకారమే తప్ప కార్పొరేషన్ నిధులు వాడలేదని తేల్చి చెప్పారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూప్‌కుమార్ యాదవ్‌లు మాట్లాడుతూ మంత్రి నారాయణ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంటే అడ్డుతగలడం సిగ్గుచేటని మండిపడ్డారు. 11 సీట్లకు పరిమితమైనా వైసీపీ నేతలకు బుద్ధి రాలేదని, అన్న క్యాంటీన్లు, స్కూళ్ల అభివృద్ధిపై విషం చిమ్మడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, డీఎస్సార్ కనస్ట్రక్షన్స్ ప్రతినిధి, కార్పొరేటర్ ఖలీల్, టీడీపీ నేతలు అన్నంగి ప్రసాద్, ప్రెసిడెంట్ నాని, మొయినుద్దీన్, కాలేషా తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ మూల స్తంభం

**- పాత్రికేయులకు మంత్రి అచ్చెన్న శుభాకాంక్షలు**

అమరావతి(చైతన్యరథం): ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛ అనేది అత్యంత విలువైన స్తంభమని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వెలిబుచ్చే స్వేచ్ఛ ఉన్నప్పుడే సమాజం సజావుగా ముందుకు సాగుతుందని తెలిపారు. సమాజంలోని అన్యాయా లు, అవినీతి, అసమానతలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత మీడియాపై ఉంది..ఆ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించే పాత్రికేయుల సేవలు అపారమని కొనియాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే వారధిగా పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం సమాచార యుగంలో వేగం పెరిగినప్పటికీ నిజ నిర్ధారణ, నైతిక విలువలు, బాధ్యతా యు తమైన జర్నలిజం అత్యవసరమని వ్యాఖ్యానించారు. అసత్య ప్రచారం, వదంతులు సమాజానికి హానికరమని హెచ్చరిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మీడియా ప్రధాన కర్తవ్య మని సూచించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటం ప్రతిఒక్కరి బాధ్యత అని, పాత్రికేయులు భయభ్రాం తులు లేకుండా తమ వృత్తి నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పత్రికా రంగం బలపడితేనే ప్రజా స్వామ్యం బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సత్యనిష్ఠతో, ధైర్యంతో పని చేస్తున్న పాత్రికేయులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ హితానికి మీడియా మరింత బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



## నెల్లూరులోనే మహానాడు

- సీఎం చంద్రబాబు, లోకేష్ నిర్ణయించారు
- స్థల పరిశీలనపై పార్టీకి నివేదిక అందజేస్తాం
- ఒకట్రెండు రోజుల్లో ప్రాంగణంలో పనులు ప్రారంభం
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు(చైతన్యరథం): మహానాడుకు నెల్లూరు నగరం, కోవూరులో పలుచోట్ల స్థలాలను పరిశీలించామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. స్థల పరిశీలనకు సంబంధించి నివేదికను జాతీయపార్టీకి పంపినట్లు చెప్పారు.ఒకట్రెండు రోజు ల్లో పనులుప్రారంభం అవుతాయని వివరించారు. 44ఏళ్ల కింద ట ఎన్టీఆర్ టీడీపీ స్థాపించినప్పటి నుంచి మహానాడు జరుగు తోంది. మహానాడును నెల్లూరులో నిర్వహించాలని చంద్రబాబు, లోకేష్ నిర్ణయించినట్లు చెప్పారు. ఉత్తరాంధ్రలో ప్రఖ్యాత పరిశ్ర మలకు శంకుస్థాపనలు జరిగాయని చెబుతూ.. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు వస్తారని వివరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థల్లో రెండోదైన గూగుల్‌కి శంకుస్థాపన జరిగింది. అందుకే శ్రీకాకు ళంలో నిర్వహించ తలపెట్టిన మహానాడును నెల్లూరుకు మార్చా మని తెలిపారు. నెల్లూరులో తొలిసారి మహానాడు జరగబోతోం దని.. ప్రాంతీయ పార్టీగా పుట్టిన టీడీపీ.. నేడు జాతీయ పార్టీగా ఎదిగిందని తెలిపారు.

### నూతన రథం ప్రారంభం

ప్రకాశంజిల్లా ఉలవపాడుమండలం ఉలవపాడు గ్రామంలో వేంచేసి ఉన్న రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి వారి నూతన రథాన్ని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి ఆనంకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. సీజీఎఫ్ నిధుల కింద రూ.80 లక్షల వ్యయంతో నూతనంగా రథం ప్రారంభించారు.

చైతన్యరథం

# పేదల సొంతింటి కల సాకారానికి చర్యలు

- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- ఎన్టీఆర్ హౌసింగ్ లబ్ధిదారులతో ముఖాముఖి



రాయచోటి(చైతన్యరథం): రూరల్ మండల పరిధిలోని దిగువ అబ్బవరం ఎన్టీఆర్ హౌసింగ్ లే అవుట్‌లో గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి, రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లబ్ధిదారులతో ముఖాముఖి కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేఅవుట్ మొత్తం విస్తీర్ణం, ప్లాట్ల సంఖ్య, మంజూరైన గృహాలు, పూర్తయిన ఇళ్లు, వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాల ప్రగతి, అలాగే రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, కాలువలు తదితర మౌలిక సదు పాయాలపై మంత్రులు క్షుణ్ణంగా పరిశీ లించారు. సదరు లేఅవుట్ మొత్తం 2.20 ఎకరాల విస్తీర్ణంలో 120ప్లాట్లతో ఏర్పాటు చేయబడిందని, ఒక్కో ప్లాటు 1.50సెంట్లు ఉన్నట్లు తెలిపారు. ఇందులో మొదటి దశలో 93 మందికి గృహాలు మంజూరు చేయగా, అన్ని ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు. ఇప్పటివరకు 51 పూర్తయ్యాయని, అలాగే బిబిఎల్ దశలో 3, బిఎల్ దశలో 29, ఆర్ఎల్ దశలో 6, ఆర్సి దశలో 2 ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో కొనసాగుతున్నాయని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ లేఅవుట్ అభివృద్ధికి మొత్తం రూ.167.40 లక్షలు మంజూరు చేయగా, ఇప్పటివరకు రూ. 117.39 లక్షలు ఖర్చు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అదనంగా రహదారుల అభివృద్ధి, నీటి సౌకర్యాల కోసం రూ.12. 29 లక్షలు వ్యయం చేసినట్లు తెలిపారు. అనంతరం మంత్రులు లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరాతీశారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో గృహ నిర్మాణ పథకాన్ని సమర్థ వంతంగా అమలు చేస్తోందన్నారు. ఇళ్లు మంజూరై కూడా నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభిం చాలని, నిజంగా అవసరం లేకపోతే ప్రభుత్వానికి తెలియజేస్తే అర్హులైన ఇతర పేద కుటుంబాలకు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.

# మెరుగైన సేవలకే వీవోఏలకు స్మార్ట్‌ఫోన్లు

**టెక్నాలజీని అందిపుచ్చుకుని పనిచేయాలి**

**ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



బనగానపల్లె(చైతన్యరథం): గ్రామ సంఘాల సహాయకులకు (వీవోఏ) 5+ స్మార్ట్ ఫోన్లను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పంపిణీ చేశారు. డ్వాక్రా సంఘాల మహిళల సాధికారత, సాంకేతికత విని యోగాన్ని పెంచే లక్ష్యంతో బనగానపల్లెలో గ్రామ సంఘాల సహాయకులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ డ్వాక్రా సంఘాల రికార్డులను డిజిట లైజ్ చేయడం,పొదుపు రుణాల వివరాలు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని వేగంగా సమర్థవంతంగా నిర్వ హించడం కోసం స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఆదివారం దాదాపు 178 మంది బుక్ కీపర్‌లకు సెల్‌ఫోన్లు పంపిణీ చేశామని, త్వరలో మిగిలిన 53 మందికి కూడా పంపిణీ చేస్తామని వివరించారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవాలనే ఆలోచనతో గ్రామ సంఘాల సహాయకులకు సీఎం చంద్రబాబు మొబైల్ ఫోన్లు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం లో ఇటువంటి అంశాల్లో ఎటువంటి చొరవ తీసుకున్న పాపాన పోలేదు. డ్వాక్రా మహిళా సంఘాలు సీఎం చంద్రబాబుకు మానస పుత్రికలు. నేడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నా దాదాపు రూ.15 వేల నుంచి రూ.20 వేల విలువచేసే ఫోన్లను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. బుక్ కీపర్లు టెక్నాలజీని అందిపుచ్చుకుని మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని సూచించారు.

# ఎండ తీవ్రత.. పిడుగులతో వర్షాలు

- రాష్ట్రంలో విభిన్న వాతావరణం
- నేడు 27మండలాల్లో వడగాలులు
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
- విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.పలు జిల్లాల్లో ఒకవైపు ఎండ తీవ్రత, మరోవైపు పిడుగు లతో వర్షాలు కురుస్తున్నాయని వెల్లడించింది. విభిన్న వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చింది. ఆదివారం నెల్లూరు జిల్లా గూడూరులో ఈ సీజన్‌లోనే అత్య ధికంగా 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయిందని తెలిపింది. ప్రకాశంజిల్లా కొప్పెరపాడు లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు అయిందని పేర్కొంది. అలాగే కంభం 45.7, బోనుపల్లి 45.6లీజ, నడిగడ్డ 44.2, కారంచేడు 44, తోవి 43.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదై నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మట్నత్తం 16 జిల్లాల్లోని 286 మండలాల్లో నేడు 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు వెల్లడిం చారు. కడప, నెల్లూరు జిల్లాల్లోని అత్యధిక మండలా ల్లో ఎండ ప్రభావం ఎక్కువగా ఉందని చెప్పారు. మరోవైపు కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు పడి నట్లు అధికారులు తెలిపారు. ముమ్మిడి వరంలో 72.7 మి.మీ. వర్షపాతం నమోదు కాగా.. కాట్రేనికోన 57.7 మి.మీ., పెద్దాపురం 50.2 మి.మీ, పిఠాపురం 45.5 మి.మీ రికార్డు అయినట్లు వెల్లడించారు.

### నేడు 27 మండలాలకు వడగాలులు

మరోవైపు సోమవారం 27 మండలా లకు వడగాలుల హెచ్చ రికలను అధి కారులు జారీచేశారు. గుంటూరు, ఎన్టీ ఆర్, నెల్లూరు జిల్లాల్లో హీట్ వేవ్ ప్రభా వం అధికంగా ఉంటుందని, ప్రజలు ఎండ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాల ని హెచ్చరించారు. అలాగే ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంద ని తెలిపారు. అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో మోస్తరు వర్షాలు.. శ్రీకాకుళం, విజయనగరం సహా పలు జిల్లాల్లో తేలికపాటి వానలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. పిడుగులతో కూడిన వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఉరుములు, పిడుగుల సమయంలో చెట్ల కింద నిల్చోవద్దని.. రైతులు, కూలీలు పొలాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన టిప్పర్ ఓనర్స్

**ఇసుక రవాణాలో సమస్యలపై వినతి**



అమరావతి(చైతన్యరథం): ఇసుక రవాణా సమయంలో మైనింగ్, విజిలెన్స్ అధికారుల నుంచి ఇబ్బందు లు లేకుండా చూడాలని ఉభయ గోదావరి జిల్లాల టిప్పర్ ఓనర్స్ అసో సియేషన్ ప్రతినిధులు మంత్రి కొల్లు రవీంద్రను విన్నవించారు. విజయవాడ లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇసుక రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసు కుంటామని, బిల్లులు సక్రమంగా ఉన్న వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీఇచ్చారు. ఓవర్ లోడింగ్, రాష్ డ్రైవింగ్ విషయం లో వాహన యజమానులు జాగ్రత్తలు పాటించాలని మంత్రి సూచించారు.

# ముగిసిన మూడోరౌండ్ వాలీబాల్ లీగ్

**ఉత్సాహంగా జరుగుతున్న పోటీలు - రేపు ఫైనల్ పోరుకు సిద్ధం**

మంగళగిరి(చైతన్యరథం): తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో కొన సాగుతున్న మంగళగిరి వాలీబాల్ లీగ్-4 టోర్న మెంట్‌లో శనివారం రాత్రితో మూడవ రౌండ్ పోటీలు విజయ వంతంగా ముగిశాయి. ఆదివారం



క్వార్టర్ ఫైనల్స్,సెమీఫైనల్స్, సోమ వారం ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల సందర్భం గా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహ కారంతో ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన మూడవ రౌండ్ మ్యాచ్‌లలో మొత్తం 8 జట్ల మధ్య 4 పోటీలు జరిగాయి. కట్టె పోగు రాజీవ్ యూత్ బిజేఆర్ నిడమర్రు జట్టు కేపీఎల్ వారియర్స్‌పై విజయం సాధించగా, రెడ్ చిల్లీస్ కొలనుకొండ జట్టు నెట్ నీంజాస్ ఎర్రబాలెం జట్టుపై గెలుపొందింది. హరిదాసు యూత్ నిడమర్రు, సురేష్ యూత్ మోరంపూడి జట్ల మధ్య జరిగిన పోరులో సురేష్ యూత్ మోరంపూడి విజయం సాధించింది. గొడవర్రు రెబెల్స్, చిలువూరు స్టార్ యూత్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గొడవర్రు రెబెల్స్ గెలుపొందింది.

## సర్కారీ బడి.. ఇక పేదింటి బిడ్డల

# ఆశల వారధి




ఏ దేశ భవిష్యత్తైనా తరగతి గదుల్లోనే నిర్మించబడుతుంది. కానీ, దురదృష్టవశాత్తూ గత అరాచక పాలనలో ఆంధ్రప్రదేశ్ తరగతి గదులు వెలవెలబోయాయి. వ్యవస్థల విధ్వంసం ఎంత పరాకాష్టకు చేరిందంటే.. జ్ఞానాన్ని పంచాల్సిన గురువులను మద్యం షాపుల ముందు కాపలాదారులుగా పెట్టేవరకు వెళ్ళింది. సమాజంలో అత్యంత గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తికి అంతకంటే ఘోరమైన అవమానం మరొకటి ఉండదు. ఉపాధ్యాయుడి చేతికి చాక్ పీస్ బదులు మద్యం లెక్కల పుస్తకాన్ని అప్పగించిన ఆ 'చీకటి పాలన' విద్యా వ్యవస్థను దశాబ్దాల వెనక్కి నెట్టింది. అయితే, గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో వెల్లివిరిసిన చైతన్యంతో నియంత పాలన నెలకొరిగి ప్రజాప్రభుత్వం ఏర్పాటైంది. అత్యంత సంక్లిష్టమైన విద్యాశాఖను కోరి ఎంచుకున్న మంత్రి లోకేష్... విద్యావ్యవస్థను సమూలంగా మార్చి అయిదేళ్లలో ఏపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తేవడమే లక్ష్యంగా తమ ప్రయాణాన్ని ప్రారంభించారు.



గత రెండేళ్లలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో గురువులు తిరిగి తన గౌరవప్రదమైన స్థానాన్ని పొందారు. తమ దురవస్థకు లోలోపల కమిలిపోయి మద్యం షాపుల ముందు అచేతనంగా



నిలబడిన టీచర్, నేడు తమ విద్యార్థులను స్టేట్ ర్యాంకర్లుగా తీర్చిదిద్ది సగర్వంగా నిలబడేలా చేశారు. ఈ బృహత్తర యజ్ఞంలో యావత్ ఉపాధ్యాయ లోకం భాగస్వామ్యం వహించింది. ఇది కేవలం విద్యారంగంలో వచ్చిన సాధారణ మార్పు మాత్రమే కాదు. సర్కారీ ఉపాధ్యాయుడు సగర్వంగా కాలర్ ఎగరేసే గర్వించ దగిన క్షణం.

### 100 రోజుల ప్రణాళికతో అద్భుత ఫలితాలు

రాజకీయాల్లో మాటలు చెప్పడం సులభం, కానీ మార్పును ఆచరణలో చూపడం కష్టం. నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టాక ఆ మార్పును '100 రోజుల యాక్షన్ ప్లాన్' అమలుచేసి, ఫలితాలను చేతల్లో చూపారు. ప్రతి ఏటా రెండు సార్లు పేరెంట్ – టీచర్ సమావేశాల నిర్వహణ ద్వారా విద్యార్థుల పని తీరును తల్లిదండ్రులకు తెలియజేయటం, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల అందజేత వంటి నిర్మాణాత్మక చర్యలు చేపట్టారు. సాధారణంగా ప్రభుత్వ వ్యవస్థల్లో ఉండే సాచివేత వైఖరిని పారదోలి, కార్పొరేట్ విద్యాసంస్థల్లో మాదిరి క్రమశిక్షణ, జవాబుదారీ తనాన్ని అలవర్చారు. నవంబర్ నాటికే సిలబస్ పూర్తి కావాలి..ఇది ఆయన విధించిన తొలి టార్గెట్. ఫలితంగా, డిసెంబర్ నుంచే పునశ్చరణ తరగతులు (Revision) మొదలయ్యాయి. పరీక్షలంటే భయపడకుండా, ఎదుర్కొనే ధైర్యాన్ని వందరోజుల ప్రణాళిక ఇచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా మంత్రి నేరుగా పర్యవేక్షిస్తూ, విద్యా క్యాలెండర్‌ను తు.చ తప్పకుండా అమలు చేయించడం లోకేష్ అడ్మినిస్ట్రేటివ్ విజన్‌కు నిదర్శనం.

### మైక్రో మేనేజ్‌మెంట్‌తో మెరుగైన ఫలితాలు

సమర్థపాలనకు టెక్నాలజీ తోడైతే ఫలితం ఎలా ఉంటుందో లోకేష్ నిరూపించారు. విద్యాశాఖలో ఆయన తీసుకొచ్చిన 'మైక్రో మేనేజ్‌మెంట్' ఒక కేస్ స్టడీలాంటిది. విద్యార్థులకు వందరోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించే ఇంటర్నల్ పరీక్షలఫలితాలను ఎప్పటికపుడు తెలియజేస్తూ వారి లోపాలను గుర్తించి, వెనుకబడిన విద్యార్థులకు సానబట్టారు. కేవలం డాష్‌బోర్డులకే పరిమితం కాకుండా, ప్రతి జిల్లాకు ఒక ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్‌ను పహారా ఉంచి, క్షేత్రస్థాయిలో క్లోజ్‌గా మానిటర్‌చేశారు. ఈ పరిమాణాలు విద్యాశాఖలో మునుపెన్నడూ చూడని క్రమ శిక్షణను తీసుకొచ్చింది. ప్రైవేట్ సంస్థల్లో ఉండే 'రియల్ టైమ్ మానిటరింగ్' విధానాన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేయడం లోకేష్ వల్లే సాధ్యమైంది. దీనివల్ల మెరుగైన ఫలితాల సాధన సాధ్యమైంది.

### వాస్తవానికి దగ్గరగా నిర్ణయాలు

విద్యా వ్యవస్థలో మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన సంస్కరణలు, ఆయననాయకత్వ పటిమ అద్భుతం. ప్రతి 15రోజులకు ఒకసారి ఉన్నతాధికారులతో జరిపే సమీక్షలు యంత్రాంగంలో కొత్త రక్తాన్ని నింపాయి. అట్టడుగు స్థాయిలో ఉన్న పాఠశాల సమస్యలను నేరుగా మంత్రి తెలుసుకోవడం, వారికి అవసరమైన వనరులను వెంటనే సమకూర్చడం వంటి చర్యలు ఉపాధ్యాయ లోకంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. విద్యాశాఖను ఒక ప్రభుత్వ కార్యాలయంగా కాకుండా, రేపటి మేధావులను తయారు చేసే 'భవిష్యత్తు కర్మాగారం'గా ఆయన తయారుచేసిన తీరు రోల్ మోడల్‌గా నిలిచింది. సామాన్యుడి నుంచి మేధావుల వరకు అందరూ హర్షించేలా లోకేష్ విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారు.

### సర్కారీ బడికి గత వైభవం

విజయం ఎప్పుడూ యాదృచ్ఛికంగా రాదు.. అది పక్కా ప్రణాళిక, నిరంతర శ్రమకు లభించే బహుమతి. నేడు ఆంధ్రప్రదేశ్‌లో వార్తాపత్రికలు తిరగేస్తే ప్రభుత్వ బడి విద్యార్థుల విజయగాథలు అందరినీ పులకింపజేస్తున్నాయి. ఒకప్పుడు మద్యం షాపుల ముందు దీనంగా నిలబడ్డ ఉపాధ్యాయులే.. నేడు రాష్ట్ర స్థాయి ర్యాంకర్లను తయారుచేసి సగర్వంగా తలెత్తుకు నిలబడ్డారు. మంత్రి నారా లోకేష్ కష్టం నేడు తరగతి గదుల్లో పండుగ వాతావరణాన్ని నింపింది. కార్పొరేట్ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోని విధంగా, ప్రభుత్వ బడి పిల్లలు సాధించిన ఈ విజయాలు చూస్తుంటే.. రాష్ట్ర విద్యా వ్యవస్థలో సరికొత్త శకం మొదలైందనిపిస్తోంది. విద్యా వ్యవస్థపై సామాన్య ప్రజల్లో పోయిన నమ్మకాన్ని తిరిగి తీసుకురావడమే లోకేష్ ఉక్కు సంకల్పం. నేడు ప్రభుత్వ పాఠశాల పేదవాడి కలలకు రెక్కలు తొడిగే సరస్వతీ నిలయం. అక్కడ ఉన్నది భవనాలు కాదు.. భవిష్యత్తును నిర్మించే విజన్. విద్యా వ్యవస్థలో విప్లవం అంటే కేవలం స్కూళ్లకు రంగులు వేయడం కాదు, ఆ బడిలో చదివే పేద విద్యార్థి భవిష్యత్తును రంగులమయం చేయడం. ఆ కలను యువనేత నారా లోకేష్ తన 100 రోజుల ప్రణాళికతో నిజం చేశారు. ఇది కేవలం అత్యుత్తమ మార్కుల ప్రకటన మాత్రమే కాదు... ఆంధ్రప్రదేశ్‌ను రేపటి ప్రపంచానికి ఒక 'నాలెడ్జ్ హబ్'గా మార్చే మహాయజ్ఞం. సంస్కరణలు అంటే భవనాలు కావు, ఫలితాలనిచ్చే గుణాత్మక వ్యవస్థలు అని చాటిచెప్పిన ఆయన కృషి... ఏపీ విద్యారంగ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. నాడు ఉపాధ్యాయులకు జరిగిన అవమానానికి, నేడు విద్యార్థులు సాధించిన మార్కులతో గురువులు సమాధానం ఇచ్చారు. ఇకనుంచి అక్షరం గెలుస్తోంది.. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు వెలుగుతుంది.

- ఎస్ పి సాహెబ్
తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి





# ఉత్తరాంధ్ర జిల్లాల్లో 60 మంది టెన్త్ టాపర్లకు సత్కారం

- ప్రభుత్వ విప్ వేపాడ ఆధ్వర్యంలో కార్యక్రమం
- విద్యారంగంలో నూతన అధ్యాయం
- 'వంద రోజుల ప్రణాళిక'తో విజయం
- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, తల్లిదండ్రులు, హెచ్‌ఎంలు




విజయనగరం(చైతన్యరథం): విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన 'వంద రోజుల ప్రణాళిక'తో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు అద్భుత ప్రదర్శన కనబరిచాయి. ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ మంచి ఫలితాలు సాధించారు. ఆరు జిల్లాల్లో 60 మంది టెన్త్ టాపర్లకు శాసన మండలి ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు అభినందించారు. విజయనగరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాలలో పదో తరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన 60 మందిని చిరంజీ విరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు బహుమానం, మెరిట్ సర్టిఫికెట్లతో సత్కరిం చారు. వారి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా గౌరవించారు.

ఈ సందర్భంగా విప్ వేపాడ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించిన విద్యార్థు లను, ఉపాధ్యాయులను అభినందించారు. గత ఏడాది 81.1 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా ఈ ఏడాది 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతమై 85.25శాతానికి ఉత్తీర్ణత పెరిగిందన్నారు.

"ప్రధాన పత్రికల మొదటి పేజీల ప్రకటనలు కేవలం కార్పొరేట్ సంస్థలకే సొంతం కాదు, మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకూ ఆ హక్కు ఉందని మీరు నిరూపించారు" అని పేర్కొన్నారు. ద్విభాషా కృశ్చన్ బ్యాంకులు, 30 రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్, ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' వంటి పథకాలు ఈ విజయానికి దోహదపడ్డాయని తెలిపారు.

### లోకేష్ సారథ్యంలో విద్యారంగంలో మార్పులు

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అందించిన సంక్షేమ పథకాలు ఒకవైపు.. మరోవైపు కార్యాచరణ ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ సమన్వయంగా సాగడంతో టెన్త్‌లో మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ ఈ ఏడాది పరీక్షా ఫలితాల్లో బాలుర కంటే బాలికలు 5.22 శాతం మెరుగైన ఫలితాలను సాధించి 'భళా బాలిక' అనిపించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, విద్యా శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్, నన్నయ్య యూని వర్సిటీ మాజీ వీసీ ముత్యాలనాయుడు, మాజీ రిజిస్ట్రార్ ఉమా మహేశ్వరరావు, వైజాగ్ డీఈవో ప్రేమ్‌కుమార్, శ్రీకాకుళం డీఈవో రవికుమార్, విజయనగరం డీఈవో మాణిక్యాల నాయుడు, మన్యం జిల్లా డీఈవో బ్రహ్మాజీ, హనుమంతరావు, వేణు మాస్ట ర్ తదితరులు పాల్గొన్నారు.





## వేగంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ పనులు

- ముడసర్లోవలో భవన నిర్మాణం
- తాజా అంచనా వ్యయం రూ.183.58 కోట్లు
- మొత్తం ఫ్లోర్ ఏరియా 36,128.50 చ.మీ.



విశాఖపట్నం(చైతన్యరథం): ముడసర్లోవలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయ భవన నిర్మాణం పనులు చకచకా జరుగుతు న్నాయి. 2027 చివరికి దీనిని పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. తొలుత రూ.172 కోట్ల అంచనా వ్యయంతో ప్రారం భించగా..ఆ తరువాత దీనిని రూ.183.58 కోట్లతో అంచనాలు పెంచి లోక్‌సభకు సమర్పించారు. రైల్వేకు జీవీఎంసీ 52.2 ఎకరాల భూమి అప్పగించగా గత ఏడాది జనవరి 8న భవన నిర్మాణ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ఈ భూమిలో బేస్‌మెంట్ 1ప్లస్, బేస్‌మెంట్ 2 ప్లస్, గ్రౌండ్ ప్లస్, తొమ్మిది అంతస్థుల నిర్మాణానికి ప్రణాళిక రూపొం దించి దాని ప్రకారమే పనులు చేస్తున్నారు. బిల్టప్ ఏరియా 27,548.30 చ.మీ. కాగా మొత్తం ఫ్లోర్ ఏరియా 36,128.50 చ.మీ. బేస్‌మెంట్లు, ఓపెన్ ఏరియాతో కలుపుకొని 290 కార్లు, 615 ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకునే సౌకర్యం ఉంటుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో లాబీ, ఆడిటోరియం, గ్రీన్ రూమ్స్, సెక్యూరిటీ, బ్యాక్ ఆఫీస్ ఉంటాయి. మొదటి అంతస్థు నుంచి తొమ్మిదో అంతస్థు వరకు వివిధ విభాగాల వారీగా కార్యాలయాలు వస్తాయి. మొదటి అంతస్థులో కమర్షియల్ విభాగం, జోనల్ ఆఫీస్, సీపీఆర్ఓ కార్యాలయం ఉంటాయి. ప్రతి అంతస్థులో 2,702.83 చ.మీ. విస్తీర్ణం వచ్చేలా నిర్మాణాలు చేస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో సర్వీస్ ఏరియా 851 చ.మీ., మిగిలిన అంతస్థుల్లో 525 చ.మీ. కేటాయించారు. వర్షపు నీటిని సంరక్షించడానికి 25 ప్రాంతాల్లో రీచార్జింగ్ పాయింట్లు పెడుతున్నారు. మొత్తం నాలుగు లిఫ్టులు ఉంటాయి. ఒక్కొక్కటి 20 మందిని తీసుకువెళ్లే సామర్థ్యం ఉంటుం ది. ప్రస్తుతం ముడసర్లోవలో జరుగుతున్న పనులను చీఫ్ ఇంజనీర్ పర్యవేక్షిస్తున్నారు.

## బాటసారులకు ఉపశమనం

**108 ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ సేవా కార్యక్రమంపై ప్రశంసలు**




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగు తున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు, బాటసారులకు ఉపశమనం కలిగించేందుకు 108 భవ్య హెల్త్ కేర్ యాజమాన్యం రాష్ట్రవ్యాప్త సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. సామాజిక బాధ్యతలో భాగంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో సుమారు రూ.3 లక్షల విలువైన మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. నిత్యం అత్యవసర వైద్యసేవలతో ప్రజలకు అందుబాటులో ఉండే 108 సిబ్బంది ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల దాహార్తి ని తీర్చడం అభినందనీయం. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, అధిక రద్దీ ఉండే ప్రాంతాలలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి వేలాది మందికి మజ్జిగ పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే 108 సిబ్బంది, ఈ వేసవి తాపం నుంచి ప్రజలను రక్షించేందుకు స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కేవలం పంపిణీ మాత్రమే కాకుండా ఎండల వల్ల కలిగే వడదెబ్బ నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణాలను రక్షించడమే పరమావధిగా పని చేసే 108 అత్యవసర సేవలు, సామాజిక స్పృహతో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. భవిష్యత్తులో కూడా ప్రజల సౌకర్యార్థం మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధు లు తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన పొందింది.

# వేసవి రద్దీకి తిరుమలలో విస్తృత ఏర్పాట్లు

- భక్తుల ఉపశమనానికి టీటీడీ సౌకర్యాలు
- చలువ పందిళ్లు, నీడనిచ్చే షెల్టర్లు
- అందుబాటులో 16 వైద్యకేంద్రాలు




తిరుమల(చైతన్యరథం): వేసవి సెలవులు, అధిక భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను అందు బాటులో ఉంచారు. వేసవి రద్దీ నేపథ్యంలో టీటీడీ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ఇందు కోసం సుమారు రూ.2 కోట్లతో పనులు చేపట్టడం జరిగింది. భక్తులకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కల్పించేందుకు బాట గంగమ్మ సర్కిల్ నుంచి గోగర్భం డ్యామ్ సర్కిల్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్ వరకు చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, మ్యూజియం ప్రాంగణం, నారాయణగిరి ఉద్యానవనాల్లో నీడనిచ్చే షెల్టర్లు ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో వేచి ఉండే భక్తుల కోసం కూల్ పెయింటింగ్ పనులు, అదనపు తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా శ్రీవారి ఆలయం పరిసరాలు, లడ్డూ కౌంటర్లు, భక్తుల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పందిళ్ల నిర్మాణం చేపట్టారు. ఇదే సమయంలో నాలుగు మాడ వీధుల్లో సింథటిక్ ఎనామెల్ కూల్ పెయింట్ వేయడం ద్వారా భక్తులు నేల వేడి నుంచి ఉపశమనం పొందేలా చర్యలు తీసుకున్నారు. బాట గంగమ్మ గుడి సర్కిల్ నుండి ఔటర్‌రింగ్ రోడ్డు వరకు ఏర్పాటు చేసిన క్యూలైన్లలో తాత్కా లిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు.

### ఆరోగ్య విభాగం ప్రత్యేక ఏర్పాట్లు

టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో తిరుమలలో రద్దీ ఎక్కువ గా ఉండే ప్రాంతాల్లో శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు మొబైల్ వాటర్ డ్రమ్ములతో ఎప్పటికప్పుడు తాగునీరు పంపిణీ చేయడం జరుగుతోంది. వేసవి నేపథ్యంలో భక్తులు తాగునీటికి ఇబ్బంది పడకుండా శ్రీవారి సేవకులు నేరుగా భక్తుల వద్దకే వెళ్లి తాగు నీరు అందిస్తున్నారు. ఒక బ్యాచ్‌లో 15 మంది వంతున, మొత్తం మూడు బ్యాచుల్లో రోజుకు 45 మంది శ్రీవారి సేవకులు భక్తులకు తాగునీరు అందిస్తున్నారు. తిరుమలలో మొత్తం 16 వైద్య కేంద్రా లు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రదేశాల్లో భక్తులకు అవసరమైన తక్షణ వైద్యసేవలు అందిస్తారు. రద్దీకి అనుగుణంగా ఔటర్ రింగ్ రోడ్డులో క్యూలైన్ల వెంబడి ఒక మొబైల్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అందుబాటులో ఉంచడం జరిగింది. అదే విధంగా నారా యణగిరి వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అందుబాటులో ఉంటుంది. వేసవి తీవ్రత దృష్ట్యా భక్తులకు నీడ, చల్లని వాతావరణం, పరిశుభ్రత, తాగునీరు, వసతి, తలనీలాల సమర్పణ, లడ్డూలు వంటి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు అందించడంపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించింది.

# వైసీపీ గొడ్డలి పార్టీ.. ఇవే రుజువులు

- విడదల రజినీ నీతులు చెప్పడం ఆపు
- ఒక్క అవకాశమని పేదవాడి గొంతు కోశారు
- అందుకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు
- అన్న క్యాంటీన్ల మూసివేత.. పేదలపై గొడ్డలిపోటే
- సొంత కుటుంబసభ్యులనూ బజారుకీడ్చారు
- "కిల్లింగ్ మైండ్ సెట్"జగన్‌రెడ్డిది
- మీరు చేసింది పాలన కాదు.. అరాచకం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రంలో గత ఐదేళ్ల పాటు సాగిన వైసీపీ అరాచక పాలన, రౌడీయిజం, గొడ్డలి సంస్కృతిని ప్రజలు అసహ్యించుకున్నారు..అందుకే ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి విడదల రజనీ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. వైసీపీ అనేది ఒక రాజకీయ పార్టీ కాదు..అది ఒక సైకోల ముఠా అని మండిపడ్డారు. జగన్‌రెడ్డి అధికార దాహం ఏ స్థాయిలో ఉంటుందో చెప్పడానికి సొంత బాబాయ్ వివేకా హత్యే అతిపెద్ద నిదర్శనం. రాజకీయంగా అడ్డు వస్తున్నాడని బాబాయ్‌ని గొడ్డలితో నరికి చంపిన చరిత్ర జగన్ రెడ్డిది. ఈ విషయాన్ని మనం చెప్పడం లేదు. ఆయన సొంత చెల్లెలు షర్మిల గారే బహిరంగంగా చెప్పారు. అక్రమ ఆస్తుల రక్షణ కోసం, కడపలో పెద్ద దస్తగిరిని నరికి చంపించిన రక్త చరిత్ర జగన్‌ది. ఇలాంటి చరిత్ర కలిగిన పార్టీని 'గొడ్డలి పార్టీ' అనకుండా మరేమనాలి?" అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన వరుస హత్యలు గొడ్డలి పార్టీకి నిదర్శనమని తెలిపారు.

### గొడ్డలి పార్టీ అని షర్మిళ అన్నది నిజం

రాజకీయ అడ్డు తొలగించుకోవడానికి వివేకానందరెడ్డిని నరికి నరికి చంపినది గొడ్డలి పార్టీ అని వైఎస్ షర్మిళ అన్నది నిజం. అక్రమ ఆస్తుల కోసం కడపలో పెద్ద దస్తగిరిని నరికి చంపించి నందుకు గొడ్డలి పార్టీ అంటారు. మంగంపేట బైరటీస్ గని కబ్జా కోసం బీసీ వర్గానికి చెందిన బైరటీస్ పారిశ్రామికవేత్తను హత్య చేసినందుకు గొడ్డలి పార్టీ అంటారు. పల్నాడులో తోట చంద్రయ్యను నడి రోడ్డుపై గొంతు కోసి చంపినందుకు గొడ్డలి పార్టీ అంటా రు. ప్రొద్దుటూరులో చేనేత నాయకుడు నందం సుబ్బయ్యను హత్య చేసినందుకు గొడ్డలి పార్టీ.. పరిటాల రవిని కాల్చి చంపినం దుకు గొడ్డలి పార్టీ.. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసినందుకు గొడ్డలి పార్టీ.. మాస్కు అడిగినందుకు సుధాకర్‌ను వేధించి అతడి ప్రాణాలు పోగొట్టినందుకు గొడ్డలి పార్టీ.. అక్కను వేధించవద్దన్నందుకు అమరనాథ్‌గౌడ్ అనే బాలుడి ని నిలువునా తగులబెట్టి చంపినందుకు గొడ్డలి పార్టీ.. మద్యం రేట్లు పెంపుని ప్రశ్నించినందుకు పుంగనూరులో ఓం ప్రతాప్ శవమైనందుకు గొడ్డలి పార్టీ.. పల్నాడులో జాలయ్య యాదవ్‌ను చంపినందుకు గొడ్డలి పార్టీ.. కావలిలో కరుణాకర్ చేపల చెరువు ను కబ్జా చేసి అతడి చావుకు కారణమైనందుకు గొడ్డలి పార్టీ.. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు సామూహిక ఆత్మహత్యకు కారణమైనందుకు గొడ్డలి పార్టీ.. గిరిజన మహిళ మంత్రూబాయిని ట్రాక్టర్‌తో తొక్కించి చంపినందుకు గొడ్డలి పార్టీ.. నిందలు మోపి నరకం చూపించి కోడెల శివప్రసాద్ ప్రాణాలు పోగొట్టినందుకు గొడ్డలి పార్టీ.. పులివెందులలో నాగమ్మపై అత్యాచారం చేసి ఆమె ప్రాణాలు తీసినందుకు గొడ్డలి పార్టీ.. స్వాతంత్ర్య దినోత్సవం నాడే గుంటూ రులో రమ్యను హత్య చేసినందుకు గొడ్డలి పార్టీ..పలమనేరులో మిస్బా అనేక బాలిక ప్రాణాలు పోగొట్టినందుకు గొడ్డలి పార్టీ.. పరిటాల రవి, వివేకా హత్య కేసుల్లో పది మందికి పైగా సాక్షులు ప్రాణాలు పోయినందుకు గొడ్డలి పార్టీ అంటారని ధ్వజమెత్తారు. రప్పా రప్పా అంటూ నిత్యం పేట్రేగిపోతున్నందుకు ఈ నేరపూరిత కేకలను సమర్థిస్తున్నందుకు జగన్ పార్టీని గొడ్డలి పార్టీ కాక మరే మవుతుంది విడదల రజనీ? ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే  ఇంకా వందలాది హత్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు.

### పేదవాడి పొట్టపై గొడ్డలి వేటు కాదా?

పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను అధికారంలోకి రాగానే మూసివేయడం పేదవాడి పొట్టపై గొడ్డలితో నరకడం కాదా? అని ప్రశ్నించారు. ఆకలితో ఉన్న పేదవాడి పట్టెడన్నం లాక్కున్న జగన్ రెడ్డిది రాక్షస మనస్తత్వం అని విమర్శించారు. ఎన్నికల సమయం లో రూ. 3000 పెన్షన్ ఇస్తానని నమ్మబలికిన జగన్‌రెడ్డి, అధికా రంలోకి వచ్చాక ఐదేళ్ల పాటు రూ.250 చొప్పున పెంచుకుంటూ పోయి వృద్ధులను మోసం చేశారు. ఒకేసారి ఇస్తానని చెప్పి కాల యాపన చేయడం ద్వారా వృద్ధుల, పేదల నమ్మకాన్ని గొడ్డలితో నరికేసినందుకు వైసీపీని గొడ్డలి పార్టీ అనక ఇంకేమనాలి? మైనా రిటీ పిల్లల విద్యకు భరోసా ఇవ్వాల్సింది పోయి, పథకాలను నిలిపి వేసి వారిని చదువుకు దూరం చేసి రోడ్డు మీద పడేసిన ఘనత వైసీపీదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ను చిదిమేయడం కూడా ఒక రకమైన 'గొడ్డలి' పోటేనని విమ ర్శించారు. ప్రతిపక్షాలను వేధించడమే కాకుండా తనతో పాటు నడిచిన సొంత పార్టీ నాయకులను, అధికారులను కూడా చిత్ర హింసలు పెట్టిన సంస్కృతి జగన్‌రెడ్డిదని గుర్తుచేశారు. కుటుంబ సభ్యులను సైతం రోడ్డు మీదకు ఈడ్చిన "కిల్లింగ్ మైండ్ సెట్" జగన్‌రెడ్డి సొంతమని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా ప్రతి అడుగులోనూ సామాన్యుడిని ఇబ్బంది పెట్టిన వైసీపీకి ప్రజలు 11 సీట్లతో సరైన తీర్పు ఇచ్చారు. ఇప్పటికైనా విడదల రజినీ వంటి నాయకులు ఆత్మవిమర్శ చేసుకో వాలని హితవుపలికారు. మీరు చేసింది పాలన కాదు.. అరాచక మని స్పష్టం చేశారు.

# సీకేవైసీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

## అధికారులకుఎ డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పిలుపు



సాలూరు (చైతన్యరథం): ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా సీకేవైసీ ప్రక్రియ అమలు చేయాలని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. సాలూరు డీసీసీబీ బ్రాంచ్‌ను ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, బ్యాంకులో జరుగుతున్న సీకేవైసీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఖాతాదారు తప్పనిసరిగా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే కొంతమంది ఖాతాదారులు ఇంకా ఈ ప్రక్రియలో వెనుకబడి ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం, ఆదివారం సెలవు రోజుల్లో కూడా ప్రత్యేకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. బ్యాంకులో జరుగుతున్న సీకేవైసీ ప్రక్రియను స్వయంగా పరిశీలించిన చైర్మన్, ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఖాతాదారుని చేరుకునే విధంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం కారణంగా జ-ఖ్జ పూర్తి చేయని ఖాతాదారులు ఎక్కువగా ఉన్నారని, అందువల్ల గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఖాతాదారుల సందేహాలను తక్షణమే నివృత్తి చేస్తూ, స్నేహపూర్వక సేవల ద్వారా బ్యాంకుపై నమ్మకాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఆదివారం సెలవు రోజు కూడా సేవలందిస్తూ బాధ్యతతో పని చేసిన బ్యాంకు సిబ్బంది పనితీరుపై చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.



విజయనగరం (చైతన్యరథం): పట్టణంలోని 36వ డివిజన్ వైసిపి పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ బాలి పద్మావతి, తన భర్త బాలి కృష్ణారావు, వార్డు ప్రధాన కార్యదర్శి ఎర్ర చిన్నారావు, ముఖ్య నాయకులు మజ్జి చంద్రశేఖర్, ఎర్రాజీ పృథ్విరాజ్‌తో పాటు సుమారు 200 కుటుంబాల వారు ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాతో పార్టీ లోకి ఆహ్వానించారు.

# సీఎం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం

## ఈటీ అవార్డుపై ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, సంస్కరణలకు, పారదర్శక పాలన తీరుకు ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డు నిదర్శనమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు కొనియాడారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈవెంట్‌లో ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఈ అవార్డు పురస్కారాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చేతుల మీదుగా స్వీకరించడం ఎంతో సంతోషకరమన్నారు. ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ " సుపరిపాలన, సంస్కరణలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని చీఫ్ విప్ జీవి హర్షం వ్యక్తం చేశారు.

# వేగావతి వంతెన పునర్నిర్మాణ పనులు ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం శివరాంపురం గ్రామ శివారులోని వేగావతి నదిపై వంతెన పునర్నిర్మాణ పనులను ఆదివారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రారంభించారు. పదహారేళ్లుగా ఈ వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానికులు, పరిసరా గ్రామల ప్రజలు ప్రభుత్వ పెద్దలు, అధికారులకు విన్నవించుకున్నారు. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం ఈ వంతెన పునర్నిర్మాణ పనుల కోసం రూ.5.95 కోట్లను మంజూరు చేసింది. ఆదివారం రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఈ పనులను ప్రారంభిస్తూ త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. నాయకులు పరమేశు, భాస్కరరావు, పీఆర్ ప్రాజెక్ట్స్ డీఈ శర్మ, ఏఈ శంకర్రావు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ పత్రికావ్యవస్థతోనే సాధ్యం

రంపచోడవరం (చైతన్యరథం): ప్రజాస్వామ్యంలో పారదర్శక పాలన పరిరక్షణ బాధ్యత పాత్రికేయ సమాజంతోనే సాధ్యమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంప చోడవరం ఆర్ పి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా జర్నలిస్టుల తొలి మహాసభను జిల్లా నాయకత్వం అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమెకు పాత్రికేయ యూనియన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యల పరిష్కార వారధిగా ఉండే బాధ్యతాయుతమైన నిర్వహణ చేసే వ్యవస్థ పాత్రికేయ రంగం అన్నారు. ఒక వైపు ప్రజా సమస్యల కోసం మరో వైపు ప్రభుత్వ శాఖల కార్యనిర్వహణ పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సక్రమంగా పరిపాలన సాగించేందుకు దోహద పడే కోణంలో విలేఖరులు పాత్ర అత్యంత కీలకమన్నారు. మెరుగైన సమాజం కోసం పాటుపడే పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం సంబధిత ఉన్నతాధికారుల తోనూ, ప్రభుత్వం దృష్టిలో పెట్టి న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఏఐ హబ్‌గా విశాఖపట్టణం

## వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడి



విశాఖపట్నం (చైతన్యరథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో హైదరాబాద్ అభివృద్ధి చెందితే.. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారుతుందని విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) చైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. ఆదివారం విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రాకతో వేలాది ఉపాధి అవకాశాలకు తెర తీస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో యువత అంతా పండగ చేసుకుంటుందన్నారు. దీంతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచపటంలో విశాఖపట్నం మేరిసెలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గతంలో వెనుకబడిన ఉత్తరాంధ్ర.. ఈ ఉపాధితో ఉత్తమ ప్రాంతంగా రూపాంతరం చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. భోగాపురం అనుసంధాన రహదారులు జులై నాటికి అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. తర్లువాడకు అనుసంధాన రహదారులు సిద్ధం చేశామన్నారు. అనకాపల్లిలో ఆర్సీలార్ మిట్టల్, రెన్యూ సంస్థల రాకతో రాంబిల్లి, భోగాపురం అనుసంధానించే రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధమైందని ప్రణవ్ గోపాల్ చెప్పారు. గత ఐదేళ్లలో ఒక్క రహదారి కోసం కనీసం మట్టి వేసిన పాపాన పోలేదంటూ గత వైసీపీ ప్రభుత్వంపై ప్రణవ్ గోపాల్ నిప్పులు చెరిగారు.

# వానపల్లికి ఘనంగా నివాళులు

విశాఖపట్టణం (చైతన్యరథం): జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంటు అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు వానపల్లి రవికుమార్ 5 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు మన రవికుమార్ గారు కుటుంబ సభ్యులు వానపల్లి అభిమానులు టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు బాలయ్య అభిమానులు కూటమి నాయకులు ఘన నివాళి అర్పించు అర్పించారు పట్టాభి మాట్లాడుతూ రవికుమార్ చేసిన స్వచ్ఛంద కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు ఎన్నెన్నో చేశారని కొనియాడారు ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా దురదృష్టం అని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్, రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహ కార్యదర్శి కోరాడ రాజబాబు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, బైరెడ్డి పోతన రెడ్డి, కోట నరేష్, వానపల్లి సత్య, పప్పు శ్రీనివాసరావు, ఏడుకొండలు, బత్తిన నవీన్,రాజు, నాని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు,



జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# ప్రశాంతంగా నీట్ ప్రవేశ పరీక్ష



కర్నూలు (చైతన్యరథం): దేశ వ్యాప్తంగా మెడికల్ కళాశాలలోని ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యుజీ ప్రవేశ పరీక్ష ఆదివారం జరిగింది. మండే ఎండ వేడిమికి తోడు పరీక్ష టెన్షన్‌తో విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కర్నూలు జిల్లాలో నీట్ యుజీ ప్రవేశ పరీక్షకు 4,928 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా.. 4807 మంది హాజరయ్యారు. 121 మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో జిల్లాలో 97.54 శాతం హాజరు నమోదైంది. నీట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి కర్నూలు నీట్ పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సొంత గ్రామాల నుంచి పరీక్ష కేంద్రానికి చేరుకోవడంలో తలప్రాణం తోకకు వచ్చినట్లయింది. కొంత మంది విద్యార్థులు ప్రైవేటు వాహనాల్లో అద్దెకు తీసుకుని కర్నూలు చేరుకున్నారు. ఉదయం 11 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవడంతో ఆ ప్రాంతాలు రద్దీగా కనిపించాయి. ఉదయం 11.30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించారు. మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత విద్యార్థులను లోపలికి అనుమతించలేదు. ఒక నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించకూడదనే నిబంధనతో విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాల మెయిన్ గేటు వద్ద పరీక్ష నిర్వహకులు చెక్ చేసి లోపలికి అనుమతించారు. విద్యార్థులకు సంబంధించిన చేతి గడియారాలు, విద్యార్థినులకు బంగారు నగలు చెవిదుద్దులను సెక్యూరిటీ సిబ్బంది గేటు బయటనే తొలగించి కేంద్రంలోనికి అనుమతించారు. కర్నూలు నగరంలో 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నీట్ యూజీ పరీక్షను సిటీ కోఆర్డినేటర్ల పర్యవేక్షణలో నిర్వహించారు. నీట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరగడంతో విద్యార్థులు, అటు నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు.కర్నూలు నగరంలోని టౌన్ మోడల్ జూనియర్ కళాశాల, పాత నగరంలోని ప్రభుత్వ మైనార్టీ జూనియర్ కళాశాల, కేవీఆర్ ప్రభుత్వ కళాశాల, ఏ. క్యాంపులోని ఇందిరాగాంధీ మెమోరియల్ హై స్కూల్, రాయలసీమ యూనివర్సిటీ నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం, డాక్టర్స్ కాలనీలోని ప్రభుత్వ ఫర్ మెన్ డిగ్రీ కాలేజీలోని పరీక్ష కేంద్రాలను ఇన్‌చార్జి కలెక్టర్, జేసీ నూరుల్ ఖమర్ పర్యవేక్షించారు. పరీక్షల నిర్వహణ సజావుగా, పారదర్శకంగా నిబం ధనలకు అనుగుణంగా కొనసాగిందన్నారు. పరీక్ష నిర్వహణ క్షేత్ర స్థాయిలో పరిశీలిం చినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామన్నారు. బయోమెట్రి నమోదు, హాల్ టికెట్ తనిఖీలు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి విధా నాలు సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలి పారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు కల్పించా మన్నారు. పరీక్ష సమయంలో అక్రమాలు చోటు చేసుకో కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం పరీక్ష ప్రక్రియలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

# ఉత్తరాంధ్ర జిల్లాల్లో 60 మంది టెన్త్ టాపర్లకు ప్రభుత్వ విప్ వేపాడ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం

విజయనగరం (చైతన్యరథం): విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన 'వంద రోజుల ప్రణాళిక'తో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు అద్భుత ప్రదర్శన కనబరిచాయని శాసన మండలి ప్రభుత్వ విప్ డా. వేపాడ చిరంజీవిరావు కొనియాడారు. విజయనగరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం నాడు ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాలలో పదో తరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన 60 మంది విద్యార్థినీ, విద్యార్థులను డా. వేపాడ చిరంజీవిరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు బహుమానం, మెరిట్ సర్టిఫికేట్లతో సత్కరించారు. వారి తల్లిదండ్రులను మరియు ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా గౌరవించారు. ఈ సందర్భంగా విప్ వేపాడ మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. గత ఏడాది 81.1 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతమై 85.25 శాతానికి ఉత్తీర్ణత పెరిగిందన్నారు. "ప్రధాన పత్రికల మొదటి పేజీల ప్రకటనలు కేవలం కార్పొరేట్ సంస్థలకే సొంతం కాదు, మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకూ ఆ హక్కు ఉందని మీరు నిరూపించారు" అని ఆయన పేర్కొన్నారు. ద్విభాషా క్వశ్చన్ బ్యాంకులు, 30 రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్, మరియు ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' వంటి పథకాలు ఈ విజయానికి దోహదపడ్డాయని అన్నారు.విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అందించిన సంక్షేమ పథకాలు ఒకవైపు.. మరోవైపు కార్యాచరణ ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ సమన్వయంగా సాగడంతో టెన్త్‌లో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు ఇదే ఒరవడి కొనసాగేలా కృషి చేయాలని కోరారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ.. ఈ ఏడాది పరీక్షా ఫలితాల్లో బాలుర కంటే బాలికలు 5.22 శాతం మెరుగైన ఫలితాలను సాధించి 'భళా బాలిక' అనిపించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, విద్యా శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్, నన్నయ్య యూనివర్సిటీ మాజీ వీసీ ముత్యాలనాయుడు, మాజీ రిజిస్ట్రార్ ఉమా మహేశ్వరరావు, వైజాగ్ డీఈఓ ప్రేమ్ కుమార్, శ్రీకాకుళం డీఈఓ రవికుమార్, విజయనగరం డీఈఓ మాణిక్యాల నాయుడు, మన్యం జిల్లా డీఈఓ బ్రహ్మాజీ, హనుమంతరావు, వేణు మాస్టర్ తదితరులు మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు నూతన ఒరవడికి నాందిగా పేర్కొన్నారు.






# ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం

## న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల(చైతన్యరథం): ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. మండలంలోని పెద్దకొట్టాల గ్రామానికి ఆది వారం వెళ్లి బాధితురాలు అనపురెడ్డి ప్రభావతికి రూ.30 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్వయంగా అందజేశారు. మంత్రి మాట్లాడుతూ స్థోమతకు మించి వైద్య ఖర్చులు భరించాల్సి వచ్చిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, టీడీపీ ాయకులు శివనాగిరెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి, రాజేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్రుని సన్నిధిలో ప్రధాన న్యాయాధికారి కపర్థి



మంత్రాలయం (చైతన్యరథం): మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారి కబర్థి కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ముఖద్వారం వద్ద ఆయనకు మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, సురేష్‌కోణాపూర్, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహమూర్తి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేసి రథోత్సవాల ఊరేగింపులో పాల్గొన్నారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు రాఘవేంద్రస్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో అనంతపు రాణిక్, మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు, జయ తీర్థఆచార్, వ్యాసరా జాచార్, జేపీ స్వామి, రంగస్వామి, శ్రీరాములు పాల్గొన్నారు.



భీమవరంలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం 100 రోజుల ప్రణాళిక విజయవంతమై పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి, విద్యార్థినులను, ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థి, విద్యార్థినులకు ఆర్థిక ఇబ్బంది ఉంటే మా ట్రస్ట్ ద్వారా కేఎన్ఆర్ మిత్ర మండలి ద్వారా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# సత్ఫలితాలు సాధించడం సంతోషదాయకం

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వెల్లడి

పెనమలూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంచుతూ,ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడం నిజంగా గర్వకారణం అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు ప్రశంసించారు...పెనమలూరు నియోజకవర్గంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 590 మార్కులు సాధించి మెరిసిన సందర్భంగా,పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులతో కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు... ప్రభుత్వ ఉద్యోగిగా తన బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందిన మంచి అధికారిగా కనపర్తి సంగీతరావు గుర్తింపు పొందడం అభినందనీయమని వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో సంతోషంగా గడవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినేనని గుర్తు చేసుకుంటూ, ఆదివారం ప్రభుత్వ పాఠశాలలు మార్పు దిశగా దూసుకెళు తున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దూరదృష్టితో అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలు విద్యార్థుల్లో నమ్మకం,పాధ్యాయుల్లో బాధ్యతను పెంచాయని తెలిపారు,ప్రతి సబ్జెక్టుకు స్పష్టమైన ప్రణాళికలు,క్రమశిక్షణతో కూడిన బోధన ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అత్యుత్తమ విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని,విద్యార్థులు పట్టుదలతో చదివి తమ తల్లిదండ్రులకు, పాఠశాలలకు,మొత్తం పెనమలూరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకువచ్చారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# విషం చిమ్మితే కోరలు పీకేస్తాం

## వైసీపీ నేతలు, విజయసాయికి టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న హెచ్చరిక

విజయవాడ (చైతన్యరథం): ఏపీ రాజధాని అమరావతిలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఇది చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న పేర్కొన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. అమరావతి కేవలం రాజధాని కాదు.. మన రాష్ట్ర సంపద అన్నారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. ప్రజా ధనాన్ని దోచుకుని ప్రజలను మోసం చేశారన్నారు. అందుకే వైసీపీకి 11సీట్లు ఇచ్చి.. కూటమికి పట్టం కట్టారన్నారు. నేడు చంద్రబాబు పాలన పై నమ్మకం తో పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. కియా, అమర్ రాజా వంటి పరిశ్రమలు ను రాష్ట్రం నుంచి వెళ్లేలా చేశారని దుయ్యబట్టారు. ఒక్క పరిశ్రమ కూడా మీరు తీసుకు రాలేదన్నారు. చంద్రబాబు సారథ్యంలో అనేక పరిశ్రమలు ఏపీకి వచ్చాయన్నారు. అవన్నీ జగన్ హయాంలో చేసుకున్న ఒప్పందాలు అని వైసీపీ నాయకులు చెబుతున్నారని, ఏమాత్రం సిగ్గు లేకుండా రాజకీయ అవసరాల కోసం ప్రకటనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పరిశ్రమలు పెట్టిన వారే చంద్రబాబు కారణంగా వచ్చామని చెబుతున్నారన్నారు. జగన్‌తో సహా అతని వందిమాగధులు అబద్దాలు చెబుతున్నారన్నారు. విజయసాయిరెడ్డికి అన్ని పార్టీలో తలుపులు మూసేశారన్నారు. అతని మతి భ్రమించి చంద్రబాబు చావు గురించి విజయసాయి రెడ్డి వాగాడని మండిపడ్డారు. ఇంకోసారి ఇలా మాట్లాడితే నీకు దేహశుద్ధి ఖాయమని హెచ్చరించారు. ఇదే చివరి హెచ్చరిక... గుర్తు పెట్టుకో విజయసాయి రెడ్డీ అని పేర్కొన్నారు. మా అధినేత వ్యక్తిగత దూషణలు వద్దన్నారని సంస్కారంతో మాట్లాడుతున్నామని వెల్లడించారు. విజయసాయి రెడ్డి తన సొంత పార్టీ తరపున సర్పంచ్‌గా గెలిచినా నేను రాజకీయాలు వదిలేస్తా చంద్రబాబు రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఈ వయసులో ఎంతో కష్ట పడుతున్నారన్నారు. గూగుల్ డేటా సెంటర్ తెచ్చిందే చంద్రబాబు, లోకేష్ బాబుచంద్రబాబు కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న ఖ్యాతి చూసి కుళ్లుకుని చస్తున్నారుఅందుకే సజ్జల, జోగి, విడుదల రజనీ, ఇతర నేతలతో వాగిస్తున్నారన్నారు. మీరు ఐదేళ్లు అన్ని విధాలా రాష్ట్రాన్ని నాశనం చేసి కూడా ఇంకా గొప్పలు చెప్పుకోవడం వైసీపీకే చెల్లిందన్నారు.

చంద్రబాబుపైనా అమరావతి పైనా విషం చిమ్మితే మీ సంగతి చూస్తామన్నారు. అమరావతి అనేది ఈ రాష్ట్రానికి ఆస్తి అనేది ఇప్పుడు అయినా గుర్తు పెట్టుకోండి ఇప్పటికేనా తీరు మార్చుకుని కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి కి సహకారం అందించాలిలేదంటే.. ఈసారి 11 సీట్ల నుంచి ఒక్క సీటుకే మిమ్మలను ప్రజలు పరిమితం చేయడం ఖాయమని అన్నారు.





వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం పంచాయతీ పార్వతీపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పాతపాటి పోలేరమ్మ తల్లిని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు, ఆలయ కమిటీ వారు ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖత్నాకు సహకారం అభినందనీయం

**గుంటూరు ముస్లిం అసోసియేషన్ సంకల్పం గొప్పది**

**ఖత్నా కార్యక్రమానికి హాజరైన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**300 మందికి ఖత్నా నిర్వహణ**

**రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే**



గుంటూరు (చైతన్యరథం): ఇస్లాంలో పరమ పవిత్రంగా భావించే ఖత్నా కార్యక్రమానికి పూర్తి సహకారం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. గుంటూరు ముస్లిం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంజుమన్ ఇస్లామియా పాఠశాలలో నిర్వహించిన సామూహిక ఖత్నా కార్యక్రమానికి హాజరుకావటం అల్లా కృపగా భావిస్తున్నానన్నారు. గుంటూరు ముస్లిం యూత్ అసోసియేషన్ వారు గత 18 సంవత్సరాలుగా ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పేద ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణ ఖర్చులు, భోజన వసతితోపాటు 15 రోజులపాటు ఉచితంగా మందులు అందించడం గొప్ప విషయం. సుమారు నాలుగు లక్షల రూపాయలకుపైగా ఖర్చు చేస్తూ 300 మంది పిల్లలకు ఖత్నా నిర్వహించారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి నా వంతుగా 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించటం చాలా ఆనందంగా ఉందన్నారు.



ఫిరంగిపురం మండలం గుండాలపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మొహమ్మద్ యాకోబు మరణించగా ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాడెమోసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# పేద పిల్లల చదువుపై రాజకీయం చేస్తారా

## విమర్శకులపై పురపాలక శాఖా మంత్రి నారాయణ ఫైర్





నెల్లూరు (చైతన్యరథం): సిటీ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదివారం పరిశీలించారు .గచ్చు కాలువ, రామిరెడ్డి కాలువ ఆధునీకరణ పనులతో పాటు, డీఎస్సార్ స్కూల్ ,వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్లతో స్విమ్మింగ్ పూల్ సౌకర్యంతో నిర్మిస్తున్న హైస్కూల్ పనులను ఆయన పర్యవేక్షించారు. పొర్లుకట్టపై 1.2 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు .విమర్శకులపై నిప్పులు చెరిగారు. పేద పిల్లల భవిష్యత్తు కోసం స్కూళ్లను ఆధునీకరిస్తుంటే ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, విషయం తెలుసుకొని విమర్శలు చేస్తే బాగుంటుందని సూచించారు. 10 కోట్ల సీఎస్ఆర్ నిధులతో డీఎస్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీ మూలాపేట బాలికోన్నత పాఠశాలను అభివృద్ధి చేస్తోందన్నారు. నగరంలో చేపట్టిన గ్రీన్ సిటీ యజ్ఞానికి తన స్నేహితులు, పూర్వ విద్యార్థుల సహకారమే తప్ప కార్పొరేషన్ నిధులు వాడలేదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ పేద విద్యార్థులకు, కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంటే అడ్డుతగలడం సిగ్గుచేటని మండిపడ్డారు .11 సీట్లకు పరిమితమైనా వైఎస్సార్సీపీ నేతలకు బుద్ధి రాలేదని, అన్న క్యాంటీన్లు, స్కూళ్ల అభివృద్ధిపై విషం చిమ్మడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ సుజాతా అశోక్ ,డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్ ,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి, డిఎస్సార్ కనస్ట్రక్షన్స్ ప్రతినిధి, కార్పొరేటర్ ఖలీల్, టీడీపీ నేతలు అన్నంగి ప్రసాద్, ప్రెసిడెంట్ నాని, మొయినుద్దీన్, కాలేషా పాల్గొన్నారు.



# త్వరలో బద్వేలు, నెల్లూరు నాలుగు లైన్ల జాతీయ రహదారి పనులు మొదలు

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం నెల్లూరు సంతపేటలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేలు, నెల్లూరు నాలుగు లైన్ల జాతీయ రహదారి ప్రాజెక్టుకు రూ. 3,653 కోట్లు మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పరిపాలన అనుమతులు పూర్తయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

మొత్తం 108.73 కిలోమీటర్ల మేర గోపవరం నుంచి నెల్లూరు వరకు పలు మండలాల మీదుగా ఈ రహదారి విస్తరించనుందని, దీని ద్వారా ఆత్మకూరు, సర్వేపల్లి నియోజకవర్గాలు అభివృద్ధి దిశగా శరవేగంగా ముందుకు సాగుతాయని మంత్రి పేర్కొన్నారు. జాతీయ రహదారుల విస్తరణతో మెట్ట ప్రాంతాల ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణపట్నం పోర్టు నుంచి ముంబాయి కాండ్లా పోర్టు వరకు జాతీయ రహదారి ప్రాజెక్టు మంజూరు అయ్యిందని, భూసేకరణ ఇప్పటికే పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే నెల్లూరుపాళెం, సోమశిల రహదారిని స్టేట్ హైవేగా ప్రతిపాదించామని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేపడుతోందని వెల్లడించారు. నడికుడి, శ్రీకాళహస్తి రైల్వే లైన్‌కు గతంలోనే ఆమోదం లభించిందని, భూసేకరణ కోసం రూ. 400 కోట్లు కేటాయించామని, ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు ద్వారా మెట్ట ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వాజ్‌పేయి హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో జాతీయ రహదారుల విస్తరణకు శ్రీకారం చుట్టబడిందని, చెన్నై--కోల్‌కతా, చెన్నై,ఢిల్లీ, చెన్నై నెల్లూరు మార్గాల అభివృద్ధి సాధ్యమైందని గుర్తు చేశారు.

# అడ్డంగా దొరికిపోయి బకాయింపులెందుకు?

## దమ్ముంటే మీ బ్యాంకు ఖాతాలు , కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలో బహిర్గతం చేయాలని వైవీ సుబ్బారెడ్డికి భూమన, సింఘాల్‌కు టీటీడీ కల్తీనెయ్యిపై టీడీపీ సవాల్




చిత్తూరు (చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధర్మంశిక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో తయారు చేసే మహా ప్రసాదం లడ్డు లో వినియోగించే నెయ్యి లో కల్తీ నెయ్యి కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి వై వి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఈఓ ధర్మారెడ్డి ,మాజీ టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింగల్, ఆర్థిక సలహాదారుడు బాలాజీ పాత్రను మాజీ చీఫ్ సెక్రటరీ, మాజీ ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ ఆధ్వర్యంలోని ఏకసభ్య కమిషన్ నిగ్గు తేల్చిందని చిత్తూరు టీడీపీ నేతలు విమర్శించారు. వీళ్ళను బట్టలూడదీసి నిలబెట్టిన కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా బుకాయిస్తున్నారన్నారు. ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదిక వైసీపీ నాయకుల గొంతులో పచ్చివేలకాయ పడినట్టు తయారయిందన్నారు. ముఖ్యంగా సిట్ తన విచారణ లో భాగంగా వై వి సుబ్బారెడ్డి ఆయన కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్ని పరిశీలించాలని బ్యాంకు యాజమాన్యానికి లేఖ రాస్తే... తన బ్యాంకు ఖాతాని పరిశీలించడానికి వీలు లేదంటూ హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న నీచ చరిథ్ర చరిత్ర వైవి సుబ్బారెడ్డిదన్నారు. తాను ఏ తప్పు చేయనట్లయితే తన బ్యాంకులో అక్రమ లావాదేవీలు జరగనట్లయితే, తన బ్యాంకు ఖాతాను బహిర్గతం చేయడానికి ఎందుకు వైవి సుబ్బారెడ్డి భయపడుతున్నాడని ప్రశ్నించారు. ఇప్పటికైనా దమ్ముంటే వైవీ సుబ్బారెడ్డి, అనిల్ కుమార్ సింఘాల్, భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ధర్మారెడ్డి తమ బ్యాంకు ఖాతాలను, తమ కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతా లను వివరాలని బహిర్గతం చేయాలన్నారు. ఒకవేళ నిర్దోషులుగా బయట వస్తే వాళ్ల యొక్క ప్రతిష్ట పెరుగుతుంది కదా? కడిగిన ముత్యం లాగా బయట వస్తే మంచిదే కదా? అని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. తప్పు చేసినందువల్లే మీ బ్యాంకు ఖాతాల్ని బహిర్గతం చేయకుండా హైకోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకుంటున్నారన్నారు. ముఖ్యంగా కల్తీ నెయ్యి కుంభకోణం లో నిబంధనలను సడలించి కుంభకోణానికి బీజం వేసింది కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. వీళ్ళకి సహకరించింది అనిల్ కుమార్ సింఘాల్, ధర్మారెడ్డి, అప్పటి టీడీడీ ఆర్థిక సలహాదారుడు బాలాజీ అన్న విషయం బట్టబయలు అయిందన్నారు. దినేష్ కుమార్ నివేదికతో తేటతెల్లమయిందన్నారు, నిన్న మొన్నటి వరకు ఉన్న కాస్తంత అనుమానం కూడా పూర్తిగా నివృత్తి అయింది. నిబంధనలను సడలించి పూర్తిగా ఈ యొక్క కల్తీ నెయ్యి సరఫరా చేసే యాజమాన్యాలకి గేట్లు తెరచింది అనిల్ కుమార్ సింగల్, వై వి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అని నిర్ధారించింది. నెయ్యి కుంభకోణంలో నిన్నటిదాకా తేలు కుట్టిన దొంగల్లా ఉన్న వీరి పాత్ర తేటతెలమవడంతో ఏం చేయాలో తెలియక దిక్కుతోచక నీళ్లు నములుతున్నారన్నారు. సమావేశంలో టీటీడీ౹ జిల్లా కార్యదర్శి ధరణి ప్రకాష్, టిడిపి జిల్లా రైతు కార్యదర్శి బాలకృష్ణ నాయుడు, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి వినోద్ కుమార్, టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పాల్గొన్నారు.



ఒంగోలు నగరంల ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయానికి కేటాయించిన స్థలంలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వర రావుతో కలిసి పర్యవేక్షించిన మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



కనిగిరి టౌన్ టీడీపీ మాజీ అధ్యక్షుడు, తమ్మినేని శ్రీనివాసులరెడ్డి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసి ఘనంగా నివాళులర్పించిన కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నివాళులర్పించారు.

# అభివృద్ధికి చిరునామా పరిటాల

## ఆత్మకూరు మండల పర్యటనలో ఎమ్మెల్యే పరిటాల సునీత



ఆత్మకూరు (చైతన్యరథం): మండలంలో జరిగిన ప్రతి అభివృద్ధిలోనూ పరిటాల అనే పేరు కనిపిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలంలోని బి.యాలేరు, రంగంపేట గ్రామాల్లో ఆమె సీసీరోడ్లను ప్రారంభించారు. ముందుగా బి.యాలేరు గ్రామానికి చెందిన గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులతో కలిసి శివాలయం వద్ద 35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును పండుగ వాతావరణంలో ప్రారంభించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లను కూడా ఆమె ప్రారంభించారు. ఆ తర్వాత రంగంపేట గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే సునీతకు ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఆమెకు పూల వర్షంతో స్వాగతం పలికారు. ప్రధాన రహదారి నుంచి గ్రామం వరకు 70లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభించి గ్రామంలోకి నడిచి వెళ్లారు. గ్రామానికి రోడ్డు వేయించినందుకు గ్రామస్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ బి.యాలేరు, రంగంపేట గ్రామాలంటే తమకు ప్రత్యేకమైన అభిమానమన్నారు. ఈ గ్రామాల్లో ఏ అభివృద్ధి జరిగినా తమ ద్వారానే జరిగిందన్నారు. యాలేరులో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, చెరువు మరమ్మత్తులు, హంద్రీనీవా ద్వారా నీరు, కమ్యూనిటీ హాల్, దేవాలయాల అభివృద్ధి, బి.యాలేరు నుండి చెరువు మరువ దాకా 25 లక్షలతో సీసీ రోడ్డు వేసి పొలాలకు పోయే రైతులకు ఇబ్బంది లేకుండా చేశామన్నారు. శ్రీ నాగనందీశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భం 2014 సంవత్సరం నుంచి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహిస్తూ.. గెలుపొందిన వారికి బహుమతులను ఇస్తున్నామన్నారు. భక్తులు, గ్రామ పెద్దలు దేవాలయం దగ్గర సిమెంట్ రోడ్డును నిర్మించాలని అడిగిన వెంటనే 35 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసి రోడ్డు నిర్మించామన్నారు. రోడ్డుకు ఇరువైపులా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సోలార్ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇటు రంగంపేటలో కూడా హంద్రీనీవా – పి.ఏ.బి.ఆర్ కాలువల ద్వారా చెరువుకు నీరు ఇవ్వడం, రంగంపేట చెరువుకు కోటి రూపాయలతో మరమ్మతు పనులు, చెరువు కట్ట క్రింద సిమెంట్ కాంక్రీట్ వాల్, రోడ్డు నిర్మాణం, స్మశానవాటికకు సిమెంటు రోడ్డు, కాలువలకు కల్వర్టులను ఏర్పాటు చేయడం, అంగన్వాడి, పాఠశాల భవనాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణాలు చేపట్టామన్నారు. అనంతపురం – తగరకుంట మెయిన్ రోడ్డు నుంచి మాధవరాజుల స్వామి దేవాలయం వరకు 40 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు, బీసీ ఎస్సీ కాలనీలతో పాటు గ్రామంలోని అన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇది కేవలం నా హయాంలోనే చేశామన్నారు. తన సొంత మండలం అని చెప్పుకునే నాయకులు చేసిందేమీ లేదన్నారు. తాము ఎన్నికల వరకే పార్టీలు చూస్తామని.. గ్రామాల్లో చేయాల్సిన పనుల విషయంలో రాజకీయలు చేయమని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# మాటల పాలనకు చెప్పుల వర్షం.. చేతల పాలనకు పూలవర్షం!

## రూ.2.5 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్ల ప్రారంభించిన మంత్రి సవిత





సోమందేపల్లి (చైతన్యరథం): అభివృద్ధి చేసిన వారికి ప్రజల ఆశీర్వాదం పూలవర్షంగా మారుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, సోమందేపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. జూలకుంట నుండి ఓబులదేవరపల్లి గ్రామం వరకు సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు. అలాగే హిందూపురం రహదారి నుండి రేణుక నగర్ వరకు రూ.50 లక్షలతో నిర్మించిన మరో బీటీ రోడ్డును కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి సవితకు ఘనంగా పూలవర్షంతో స్వాగతం పలికారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ రోడ్లు రెండేళ్లలో పూర్తి చేయడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, గతంలో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందన్నారు. ఆ అసంతృప్తితోనే ఇదే గ్రామంలో గత పాలకులకు ప్రజలు చెప్పులతో నిరసన తెలిపిన ఘటనను గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో 2014, 19 మధ్య అభివృద్ధి జరిగినప్పటికీ, ఆ తరువాత కాలంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు., సోమందేపల్లి మండలంలో మరుకుంటపల్లి నుండి పత్తికుంటపల్లి వరకు, హిందూపురం రహదారి నుండి కొలింపల్లి వరకు, బ్రాహ్మణపల్లి నుండి పందిపర్తి వరకు, మంచేపల్లి నుండి పందిపర్తి వరకు, అలాగే పోలేపల్లి నుండి రాచుపల్లి క్రాస్ వరకు రోడ్ల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా చాలాకూరు నుండి మండ్లి, జూలకుంట చెరువులకు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా రూ.14 కోట్లతో సాగునీటి ప్రాజెక్టుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభించి, సుమారు పది చెరువులకు నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ప్రభుత్వానికి ప్రజలు మరింత మద్దతు ఇవ్వాలని మంత్రి సవిత కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




మీభూమి, మీహక్కు కార్యక్రమంలో భాగంగా, రామగిరి మండలం, పెద్ద కొండాపురం పంచాయతీలో, రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, రైతులతో కలసి పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత




కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో జరిగిన సమావేశం సందర్భంగా ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై కదిరి ఆర్డీవో వీవీఎస్శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, కమిటీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు.




కదిరి పట్టణం ఆర్ఎస్ రోడ్డు నందు చెప్పుల షాప్ రమణ నూతనంగా నిర్మించబోయే ఆసుపత్రి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్



తాడేపల్లి సీఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘం రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం పంచాయతీరాజ్ శాఖలో గడిచిన 34 సంవత్సరాలు వివిధ హోదాల్లో అంకితభావంతో పనిచేసిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనపర్తి సంగీతరావు పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చీరాల శాసనసభ్యుడు మద్దులూరి మాలకొండయ్య.

# ఆ రోజు అమ్మ కళ్లల్లో ఆనందం చూసా..!





ప్రపంచ ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అంతరంగం

ఎన్నో క్లిష్టమైన క్యాన్సర్‌లను నయం చేసిన చేయి ఆయనది. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ప్రముఖులను క్యాన్సర్ బారినుంచి కాపాడిన తెలుగుతేజం ఆయన. అమెరికాలో ఉంటూ క్యాన్సర్ చికిత్స విధానాన్ని కొత్త పుంతలు తొక్కించిన డాక్టర్ నోరీ చిన్ననాటి జ్ఞాపకాలు... వైద్య వృత్తిలో అనుభవాలు... కుటుంబ విషయాలు..

***ఆయన మాటల్లోనే...***

మా స్వస్థలం కృష్ణాజిల్లా,తోట్లవల్లూరు.పుట్టింది మంటాడలో. అమ్మ కనకదుర్గ గృహిణి. నాన్న సత్యనారాయణ ఉపాధ్యాయుడు. మా ఊరి పక్కనే ఉన్న కురుమద్దాలి ఆశ్రమంలో ప్రవచనాలు చెప్పేవారాయన. ప్రవచనాలు చెబితే వచ్చే డబ్బును ఆయన ఆశ్రమానికే ఇచ్చేసేవారు. మాకున్న అర ఎకరా పొలాన్ని ఆయన ఆశ్రమానికే రాసిచ్చేశారు. కుటుంబానికేదైనా ఆపదొస్తే ఆ దేవుడే గట్టెక్కిస్తాడని నమ్మే మనస్తత్వం ఆయనది. శ్రీరామనవమి రోజున పామర్రు దగ్గర కాలువలో స్నానాని కెళితే చెప్పాపెట్టకుండా కాలువ లాకులెత్తేయడంతో వరదలో కొట్టుకు పోయారాయన. నాన్న దూరమయ్యేప్పటికి నాకు నాలుగేళ్లు. అప్పటికి ఆర్థికంగా చితికిపోయిన కుటుంబం మాది. మేం మొత్తం పదకొండు మంది సంతానం. అయిదుగురు అన్నలు, అయిదుగురు అక్కలు. నేనే ఆఖరివాణ్ని. నాన్నపోయాక, మాకు అన్నీ మా అమ్మే అయ్యింది. మా చదువులకోసం ఆవిడ పడని కష్టం లేదు. చివరికి పరీక్ష ఫీజుకని తన చేతికున్న ఒక్క గాజునూ అమ్మేసింది. నేను చిన్నవాణ్ని కావడం వల్ల ఎక్కువకాలం ఆమె పడ్డకష్టాల్ని దగ్గర్నుండి చూశాను. మేం బాగుపడాలని తనసర్వస్వాన్నీ త్యాగం చేసింది. అప్పుడే అనుకున్నాను, నేను వృద్ధిలోకి వచ్చాక అమ్మ కోల్పోయినవన్నీ తిరిగి సమకూర్చాలని! నేను అమెరికా వెళ్లాక వచ్చిన తొలి జీతంతో ఇండియా వచ్చి అమ్మ కోల్పోయినవన్నీ కొనిపెట్టాను. ఆ సమయంలో ఆమె ఆనందానికి అవధుల్లేవు. అమ్మ త్యాగానికి తిరిగి ఎంతో కొంత ప్రతిఫలం చెల్లించుకోవడం కంటే జీవితానికి కావలసిందే ముంటుంది.

## బసవతారకం... ఓ మేలి మలుపు!

నందమూరి తారకరామారావు సతీమణి బసవతారకం క్యాన్సర్ చికిత్స కోసం అమెరికాలో నా దగ్గరకు వచ్చారు. ఆవిడకు చికిత్స పూర్తయ్యాక... 'తెలుగునాట క్యాన్సర్ ఆస్పత్రి ప్రారంభించవచ్చు కదా' అని అడిగారు.

"కచ్చితంగా ప్రారంభిస్తాను!" అని వాగ్దానం చేశాను. ఆ తర్వాత ఎన్టీఆర్ భూమి కేటాయించారు. 1988 జూన్‌లో శంకు స్థాపన చేశాం. ఇక్కడ ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిస్థాపించడం వెనుక రెండు ఉద్దేశాలున్నాయి. ఒకటి బసవతారకం గారి కోరిక తీర్చడం. రెండోది... అప్పటికి ఇండియాలో మరీ ప్రాథమిక దశలో కునారిల్లుతున్న క్యాన్సర్ చికిత్సలను విప్లవాత్మకంగా మార్చివేయడం. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఉండాలని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆ హాస్పిటల్ పెట్టాం. పదేళ్లలో బసవతారకం ఆసుపత్రి ఇండియాలోని పది ఉత్తమ క్యాన్సర్ ఆసుపత్రుల్లో ఒకటిగా నిలిచింది. అతి తక్కువ సమయంలో టాటా మెమోరియల్, అడయార్ ఆసుపత్రుల స్థాయిని ఇది అందుకుంది. ప్రస్తుతం బసవతారకం ఆస్పత్రి ఇండియాలో టాప్ టెన్‌లో ఉంది. అమరావతిలో మరో క్యాన్సర్ ఆసుపత్రికి శంకుస్థాపన చేశాం. ఆరేళ్లలో దాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చాను.

## అలా యంత్ర రూపకల్పన...

హైదరాబాద్ ఉస్మానియాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ అయ్యాక హౌస్ సర్జన్‌గా ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రికి వెళ్లాను. అక్కడ రేడియేషన్ చికిత్స చేసే విధానం అత్యంత విచిత్రంగా, భయంకరంగా ఉండేది. ఒకేసారి ఒకే గదిలో పదిమందికి చికిత్స చేస్తుండేవారు. ముప్పై అడుగుల దూరం దాకా రేడియేషన్ ప్రభావం ఉంటుంది. నిత్యం దీనికి గురైతే కొన్నాళ్లకే మరణించడం ఖాయం. రేడియేషన్ చికిత్స బాధ్యత నాకు అప్పగిస్తే చేయను అని తెగేసి చెప్పేశా. ఆ రోజే నిర్ణయించుకున్నా. అలాంటి ఆటవిక రేడియేషన్ చికిత్సా విధానానికి



తెరదించాలని. నిజానికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ చికిత్సా పద్ధతి అలాగే ఉండేది. పేషెంటుకు, నర్సుకు, డాక్టరుకు రేడియేషన్ రేడియో ధార్మిక కిరణాల ప్రభావం ఉండకుండా, స్లోన్ మెమోరియల్ హాస్పిటల్‌లో పరిశోధన చేసి 1979లో ఒక కంప్యూటరైజ్డ్ మెషిన్ కనిపెట్టాను. దీని వాడకానికి సంబంధించి నియమ నిబంధనలన్నీ నేనే రాశా. ఆ తర్వాత అమెరికాలోని ప్రతి హాస్పిటల్లోనూ ఈ పద్ధతి వచ్చింది. ప్రపంచానికంతా విస్తరించింది. వందశాతం సురక్షితం. క్యాన్సర్ నయమయ్యే శాతమూ గణనీయంగా పెరిగింది. అన్ని క్యాన్సర్ల చికిత్సలోనూ ఈ మెషిన్ వాడుతున్నారిప్పుడు.

## సంక్లిష్ట క్యాన్సర్ కేసుల్ని నయం చేస్తుంటా

ప్రపంచంలో విఖ్యాత వైద్యులందరూ మా వల్ల కాదని చేతులెత్తేసిన అతి క్లిష్టమైన క్యాన్సర్లను నయం చేయడంలోనే నాకు మజా ఉంటుంది. ఇజ్రాయెల్ నుండి ఓ మహిళా నేత దేశవిదేశాలు తిరిగి చాలా ముదిరిపోయిన క్యాన్సర్‌తో నా దగ్గరకొస్తే, ఆవిడకు నయం చేశాను. ఇప్పటికీ భేషుగ్గా జీవించి ఉన్నారామె. ఆ ఇజ్రాయెల్ మహిళది అతి పెద్ద కుటుంబం. వాళ్లింట్లో ఏ ఫంక్షన్ జరిగినా, ఓ వందమంది దాకా కుటుంబ సభ్యులంతా హాజరవుతారు. నన్ను అదే పనిగా ఇజ్రాయెల్ పిలిపించి, ఓ సింహాసనం వేసి, దానిపై కూర్చో పెట్టి..."డాక్టర్ నోరి వల్లే నేనుబతికున్నా" అని గర్వంగా చెబుతారామె. నాకు విజిటింగ్ కార్డు ఇచ్చి, నన్ను అమెరికాలో అత్యున్నత డాక్టర్లలో ఒకరిగా తీర్చిదిద్దిన స్లోన్ మెమోరియల్ క్యాన్సర్ సెంటర్ వ్యవస్థాపకుడికి చర్మ క్యాన్సర్ వచ్చింది. నన్ను వృద్ధిలోకి తెచ్చిన మనిషికే చికిత్స చేసి నయం చేయగలిగే అవకాశం లభించింది. ఇలాంటి సంఘటనలు గర్వంగా ఉంటాయి. నేనెప్పుడూ డబ్బు కోసం ప్రాక్టీస్ చేయలేదు. చేసుంటే బోల్డంత సంపాదించుండేవాణ్ణి. క్యాన్సర్ బాధితుల కోసం కొత్త చికిత్సలు ఆవిష్కరించాలన్న కుతూహలం ఒక్కటే తప్ప, డబ్బు పట్ల ఎప్పుడూ పెద్దగా ఆసక్తి లేదు. వైద్యుడిగా ఓ అద్భుతం చేసి రోగిని బతికిస్తే వచ్చినప్పుడు లభించే సంతృప్తి అనేది అన్నింటి కంటే అత్యున్నతమైనది. అలాంటి సంతృప్తి డబ్బు వల్ల రాదు.

## వీఐపీలు అందరూ నా దగ్గరికే వస్తారు...

క్యాన్సర్ చికిత్స కోసం టాలీవుడ్, బాలీవుడ్ నటులు, రాజకీయ నేతలు, అధికారులు ఇలా అందరు వీఐపీలు నా దగ్గరకే వస్తారు. 1978లో అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తే, కొత్త విధానంతో చికిత్స చేశా. అనంతరం ఆయన 18 ఏళ్లు హాయిగా జీవించారు. ఆ తర్వాత నేను ఇండియా వచ్చినప్పుడల్లా నన్ను బెంగళూరులో తన ఇంటికి పిలిపించుకుని చాలా గౌరవంగా చూసుకునేవారు.యశ్ చోప్రా భార్యకు మెదడు క్యాన్సర్ మూలంగా పక్షవాతం వచ్చింది. లండన్‌లో లాభం లేదని నా దగ్గరకొచ్చారు. చికిత్స చేశాను. మూడు వారాల్లో పక్షవాతం నుండితేరుకుని, చక్రాల కుర్చీలో వచ్చినావిడ నడుచుకుంటూ వెళ్లిపోయారు.అప్పుడు యశ్‌చోప్రా డాలర్ల కట్టలు నా టేబుల్ మీదఉంచి ఎంతైనా తీసుకోమన్నారు. మాది సేవా ఆసుపత్రి అని చెప్పాన్నేను. నటి శ్రీదేవి అమ్మగారికి పొరపాటు ఆపరేషన్ జరిగి, నా దగ్గరకు తీసుకొస్తే చికిత్సచేశాను. ఆ తర్వాత ముంబయి వచ్చిన ప్పుడల్లా శ్రీదేవి ఇంట్లోనే భోజనం చేసేదాకా వదిలే వాళ్లు కాదు. అక్కినేని నాగేశ్వరరావు క్యాన్సర్ ముదిరాక నా దగ్గరి కొచ్చారు. నేనే చికిత్స చేశా. ఇలాంటి ఉదంతాలకు లెక్కే లేదు. పరిశోధనలో ఉన్నా నా భార్య సుభద్ర డాక్టరే. మా అబ్బాయి సతీష్..లా చేసి పబ్లిక్ ప్రాసి క్యూటర్ అయ్యాడు. అమ్మాయి ప్రియ, ఇన్‌ఫెక్టివ్ డిసీజ్‌లో కుటుంబ సభ్యులందరూ సేవా మార్గంలోనే ఉన్నారు.

## అది నా జీవితాన్ని మలుపు తిప్పింది

1974లో ఉస్మానియాలో ఎండీ చేస్తున్న రోజులవి.ఆ సమయంలో అమెరికా నుండి ఓ వైద్యుల బృందం వచ్చింది. అప్పటికి రేడియేషన్ ఆంకాలజీలో నేను చేస్తున్న పరిశోధన చూసి వాళ్లు ఆశ్చర్యపోయారు. ఆ బృందంలోని ఓ వ్యక్తి నాకో విజిటింగ్ కార్డు ఇచ్చారు. ఎప్పుడైనా అమెరికా వస్తే కలవమన్నారు. ఆ కార్డు ఇచ్చిన వ్యక్తి ఎవరంటే... ప్రపంచంలోనే అతి పెద్ద క్యాన్సర్ హాస్పిటల్‌గా పేరొందిన 'స్లోన్ కేటరింగ్ మెమోరియల్ క్యాన్సర్ సెంటర్'ఛైర్మన్.నాపోస్ట్ గ్రాడ్యుయేషన్ అయ్యాక అమెరికా వెళ్లాను.రకరకాల ఆసుపత్రులు తిరిగాను. ఎవరూ ఉద్యోగమివ్వలేదు. చివరికి విజిటింగ్ కార్డు పట్టుకుని స్లోన్ కేటరింగ్ మెమోరియల్ క్యాన్సర్ సెంటర్‌కి కెళ్లాను. నేను వెళ్లేసరికి ఫెలోషిప్స్‌కు ఎంపికలు అయిపోయాయి. ఎవరైనా చేరకపోతే నాకు అవకాశమిస్తామని చెప్పారు. అదృష్టవశాత్తు ఒకరు చేరకపోవడంతో నేను ఆ ప్రతిష్ఠాత్మక ఆస్పత్రిలో ప్రవేశించాను. అక్కడి నుంచి వెనుదిరిగి చూసింది లేదు.పదేళ్లలో ఫెలోషిప్ దగ్గర మొదలుపెట్టి అదే ఆస్పత్రిలో ఛైర్మన్ హోదా దాకా చకచకా అన్ని మెట్లూఎక్కేశాను.ఆ తర్వాత న్యూయార్క్‌లో అత్యంతప్రతిష్ఠాత్మక 'కార్నెల్ యూనివర్సిటీ' ఛైర్మన్‌గా పదోన్నతిపై వెళ్లాను. అక్కడ '300మంది ప్రముఖ డాక్టర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమం చేపట్టాను. లెక్కలేనన్ని పరిశోధనలు చేశాను. ప్రపంచానికి నేనేంటో నిరూపించాను. అమెరికాలో వివక్ష ఉండదు. నైపుణ్యం ఉంటే ఏ స్థాయికైనా వెళ్లొచ్చు.

**- చైతన్యరథం, అమరావతి**







## కారుపై చెట్టు పడి నలుగురు టీచర్ల మృతి

షిమ్లా: హిమాచల్‌ప్రదేశ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. రోడ్డుపై వెళుతున్న కారుపై చెట్టు విరిగిపడ్డంతో నలుగురు మహిళా టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసు లు తెలిపిన ప్రాథమిక వివరాల మేరకు కులు జిల్లాలోని ఆనీ సబ్ డివిజన్‌లో గత కొన్నిరోజుల నుంచి భారీ ఈదురు గాలులు వీస్తున్నాయి. శనివారం ఆరుగురు మహిళా టీచర్లు స్కూలు నుంచి బొలెరో కారులో ఇంటికి తిరిగి వస్తున్నారు. డ్రైవర్ కారు నడుపుతున్నాడు. కారు షమ్‌షార్ - గుగ్రా రోడ్డు మీద వేగంగా వెళుతోంది. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బాలి ఓల్ ప్రాంతంలో భారీ ఈదురు గాలుల కారణంగా వృక్షం విరిగి వేగంగా వెళుతున్న కారుపై పడింది. కారు నుజ్జునుజ్జైంది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు టీచర్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. కారులోని ఏడుగురిని బయటకు తీసుకువచ్చారు. అందరినీ ఆనీ ఆస్పత్రికి తరలించారు. ఏడుగురిలో నలుగురు అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మిగిలిన ముగ్గురికి చికిత్స ప్రారంభించారు. ఇక, సమాచారం అందుకున్న పోలీసులు సంఘ టనా స్థలానికి వెళ్లారు. సహాయక చర్యల్లో పాల్గొన్నారు. చనిపో యిన వారిని స్నేహ్ లతా, బంతి, ఉషా, సీమాగా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి సుక్వీందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.

### విమానం ఎమర్జెన్సీ డోర్ నుంచి జంప్

## చెన్నై ఎయిర్‌పోర్టులో ఘటన




చెన్నై: ఎయిర్‌పోర్టులో ఆదివారం షాకింగ్ ఘటన వెలుగు చూసింది. ఎయిర్ అరేబియా విమానంలోని ఓ ప్రయాణికుడు ఎమర్జెన్సీ తలుపు తెరిచి కిందకు దూకేశారు. షార్జా నుంచి వచ్చిన విమానంలో ఈ ఘటన జరిగింది. విమానం ల్యాండయ్యాక టాక్సీవే మీదుగా టెర్మినల్ వేపు వెళుతున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, విమానం మెల్లిగా కదులుతున్న సమయంలో ఈ ఘటన జరిగిందని ఎయిర్‌పోర్టు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ ఘటనలో ప్రయాణికులు, సిబ్బంది ఎవరికీ ఎలాంటి నష్టంజరగలేదని తెలిపారు. విమానం కూడా దెబ్బతినలేదని చెప్పారు. అప్పటికే ప్రయాణికుడు అనారోగ్యంతో ఉన్నట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ప్రయాణ సమయంలోనే ఆయన వాంతులు చేసుకున్నట్టు కూడా తెలిసింది. ఇక విషయం తెలియగానే అప్రమత్తమైన సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన కారణంగా ఎయిర్‌పోర్టు కార్యకలాపాలకు స్వల్ప అంతరాయం ఏర్పడింది. తెల్లవారు జామున 3.23 గంటల నుంచి గంట పాటు రన్‌వేను మూసేసి ఇతర విమానాలను రెండో రన్‌వేపైపు మళ్లించారు. ఇక విమానం నుంచి దూకిన ప్యాసింజర్ ఎవరో ఇంకా తెలియ రాలేదు. అయితే, ఆయన తమిళనాడుకు చెందిన వారని సమాచారం. ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

# నేడే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు

- దేశవ్యాప్తంగా సర్వత్రా ఉత్కంఠ
- ప్రొఫైల్ మార్చిన కేరళం సీఎం
- తమిళనాడులో రిసార్ట్ రాజకీయాలు





తిరువనంతపురం: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు సోమవా రం వెలువడనున్నాయి. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. కౌంటింగ్ వేళ కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆదివారం తన సోషల్ మీడియా ప్రొఫైల్‌లో మార్పు చేశారు. ఇప్పుడు ఆయన ప్రొఫైల్‌లో 'పొలిట్ బ్యూరో సభ్యుడు, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్)' అని ఉంది. కేరళం అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఈనెల 4న జరుగనున్న వేళ పినరయి విజయన్ ప్రొఫైల్‌లో మార్పు చోటుచేసుకోవడం ప్రాధా న్యం సంతరించుకుంది. పినరయి విజయన్ వరుసగా మూడో సారి ధర్మదం నియోజకవర్గం నుంచి విజయాన్ని ఆశిస్తున్నారు. ఆయనపై యూడీఎఫ్ అభ్యర్థిగా వీపీ అబ్దుల్ రషీద్, బీజేపీ అభ్యర్థి గా కె.రణ్‌జీత్ పోటీలో ఉన్నారు. 2016, 2021లో వరుసగా ఈ నియోజకవర్గం నుంచి పినరయి గెలుపొందారు.. కాగా ఈసారి కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ గెలుస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. మొత్తం 140 సీట్లలో 70-80 సీట్లు యూడీ ఎఫ్ గెలుస్తుందని, ఎల్‌డీఎఫ్‌కు 49-62 సీట్లు రావచ్చని 'యాక్సి మై ఇండియా' ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. పీపుల్స్ పల్స్ సైతం యూడీఎఫ్‌కు 75-85, ఎల్‌డీఎఫ్కు 52-60 సీట్లు వస్తాయని పేర్కొంది. ఏప్రిల్ 9న ఒకే విడతలో కేరళం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. మే 4న ఫలితాలను ప్రకటించనున్నారు.

### తమిళనాడులో రిసార్ట్ రాజకీయాలు

తమిళనాడులో ఎన్నికల ఫలితాలకు ముందు రాజకీయ పరి ణామాలు వేగంగా మారుతున్నాయి. హంగ్ వస్తుందనే అంచనాలు వెలువడుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు అప్రమత్తమయ్యాయి. నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే కీలక వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. టీవీకే అభ్య ర్థులు చేజారకుండా విజయ్ అప్రమత్తమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే విజయ్ మహాబలిపురంలో ఓ రిసార్ట్ బుక్ చేసినట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం సాధించిన టీవీకే అభ్యర్థులు నేరుగా ఆ రిసార్ట్‌కు రావాలని విజయ్ ఆదేశించినట్టు సమాచారం. తమిళనాడు వ్యాప్తంగా ఉన్న మొత్తం 234 స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరిగింది. మే 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడి కాబో తున్నాయి. ఈ నేపథ్యంలో పలు పార్టీలు తమ అభ్యర్థులను కాపా డుకునే ప్రయత్నాలను ప్రారంభించాయి. కాగా, తాజా ఎన్నికల్లో టీవీకే 98-120 సీట్లు గెలుచుకుంటుందని 'యాక్సిస్ మై ఇండి యా' అంచనా వేసింది. అలాగే, డీఎంకే నేతృత్వంలోని కూటమి 92-100 సీట్లు, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఐదు పార్టీల కూటమి 22-32 సీట్లు దక్కించుకుంటాయని జోస్యం చెప్పింది. ఇక, మెజారిటీ ఎగ్జిట్ పోల్స్.. డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వస్తుందని అభిప్రాయపడ్డాయి. టీవీకే పది సీట్లు కూడా సాధిం చలేదని అంచనా వేశాయి.

### రీల్స్ పిచ్చితో వాటర్ ట్యాంకు ఎక్కి

# 16 గంటలు చిక్కుకుపోయి



### ఒకరి మృతి.. నలుగురికి గాయాలు

### ఆర్మీ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్

ఉత్తర్‌ప్రదేశ్: చిన్న పిల్లల నుంచి పండు ముసలి వరకూ చాలా మంది సోషల్ మీడియాకు అతుక్కుపోతున్నారు. అందరి లాగానే తామూ ఫేమస్ అవ్వాలని కోరుకుంటున్నారు. పాపులర్ అయ్యేందుకు రీల్స్ చేస్తూ కొంతమంది నవ్వుల పాలు అవు తుండగా.. ఏం చేసైనా సరే ఫేమస్ కావాలని మరికొంతమంది పిచ్చి పనులు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటుచేసుకుంది. రీల్స్ మోజు ఒకరి ప్రాణం తీయగా.. నలుగురిని ప్రాణాపాయ స్థితిలోకి నెట్టేసింది. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ జిల్లా సిద్ధార్థనగర్‌కు చెందిన ఐదుగురు చిన్నారులు శనివారం నాడురీల్స్ చేయాలని నిర్ణయించుకున్నారు.మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కాన్షీరామ్ అవాసియ్ కాలనీలోని ఓ పాడుపడిన వాటర్ ట్యాంక్ వద్దకు వెళ్లారు. దాని పైకి ఎక్కి రీల్స్ తీయాలని అనుకున్నారు. అయితే, ఆ వాటర్ ట్యాంక్ దాదాపు కూలిపోయే స్థితిలో ఉంది. ఐదుగురు కలిసి ట్యాంక్ మెట్లు ఎక్కి దాదాపు పైవరకూ చేరుకున్నారు. ఇంతలో ఒక్కసారిగా మెట్లు కుప్పకూలాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు పైనుంచి పడిపో యారు. వారిలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరో ఇద్దరు ప్రమాదం నుంచి తప్పించుకుని ట్యాంక్ పైకి ఎక్కేశారు. స్థానికుల సమాచారం మేరకు జిల్లా స్థాయి అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించి బాలురను కాపాడేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దింపారు. అయితే, వర్షం కారణంగా వారిని కాపాడేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో రాష్ట్ర అధికారుల అభ్యర్థన మేరకు సెంట్రల్ ఎయిర్ కమాండ్‌కు చెందిన ఐఏఎఫ్ ఎంఐ-17 వి5 హెలికాప్టర్ అక్కడికి చేరుకుంది. ఆదివారం ఉదయం 5:20 గంటల ప్రాంతంలో 15నిమిషాల పాటు రెస్క్యూ ఆపరేషన్‌ను చేపట్టి ఇద్దరు చిన్నారులను కాపాడింది. దాదాపు 16 గంటలపాటు మట్టుత్తం ఆపరేషన్ కొనసాగగా.. రాత్రంతా వారిద్దరూ ట్యాంక్ పైనే ఉండిపోవాల్సి వచ్చింది. చిన్నారులను కాపాడిన విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా భారత వైమానిక దళం పోస్ట్ పెట్టింది.

### ఫాల్తాలో 285 బూత్‌లలో రీ పోలింగ్

కోల్‌కతా:పశ్చిమబెంగాల్‌లో రెండో విడత ఎన్నికల్లో భాగంగా ఏప్రిల్ 29వ తేదీన 142 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. అయితే రెండో విడత ఎన్నికల్లో పలుబూత్‌లలో అక్రమాలు చోటు చేసుకున్నట్టు ఈసీ నిర్ధారించింది.ఈ నేపథ్యంలోనే మగ్రహట్ పశ్చిమ నియోజవర్గంలోని 11 బూత్‌లు, డైమండ్ హార్బర్‌లోని నాలుగు బూత్‌లలో రీపోలింగ్ జరిపింది. ఫాల్తా నియోజకవర్గంలోని 285 పోలింగ్ బూత్‌లలోనూ అక్రమాలు జరిగినట్లు ఈసీ గుర్తించింది. ఆ పోలింగ్ బూత్‌లలో రీ పోలింగ్‌కు ఆదేశించింది. మే 21వ తేదీన రీ పోలింగ్ జరగ నుంది. మే 24వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి.

### ఈసీ రిపోర్టులో సంచలన విషయాలు

ఎన్నికల కమిషన్.. బెంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి పంపిన లేఖలో పలు అక్రమాలను ప్రస్తావించింది. ఓటర్లను ఓటు వేయకుండా అడ్డుకోవడం వంటి ఘటనలు జరిగినట్లు పేర్కొంది. ప్రత్యర్థి పార్టీకి ఓటు వేయకుండా అడ్డుకోవడానికి బ్యాలెట్ యూనిట్ల బటన్లపై నల్లటి టేపులు వేసినట్లు తెలిపింది. ఓ నిర్దిష్ట అభ్యర్థికి ఎవరు ఓటు వేశారో గుర్తించడానికి బ్యాలెట్ యూనిట్ల బటన్లపై నిందితులు సెంట్ కొట్టడంతో పాటు సిరాను పూసినట్లు లేఖలో వెల్లడించింది. 285 పోలింగ్ బూత్‌లలో అక్రమాలు చోటు చేసుకున్నట్టు రిటర్నింగ్ అధికారులు, పరిశీలకులు ధ్రువీకరించారని తెలిపింది.



### ఢిల్లీలో ఏసీ పేలి అగ్నిప్రమాదం

## తొమ్మిది మంది మృతి

ఢిలీ: ఢిల్లీ నగరంలోని వివేక్ విహార్ ప్రాంతంలో ఆదివారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వివేక్ విహార్ ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదం స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. ఎయిర్ కండీషనర్ (ఏసీ) పేలడం వల్ల ఈ అగ్నిప్రమాదం సంభవించింది. సమాచా రం అందగానే ఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వివేక్ విహార్‌లోని ఓ భవనంలోని రెండో అం తస్తులో ఈ అగ్నిప్రమాదం జరిగింది. ఇంట్లో అమర్చిన ఏసీ ఒక్కసారిగా పేలడంతో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు తీవ్ర రూపం దాల్చి మొత్తం ఇంటిని అలుముకున్నాయి. అక్కడున్న వారు బయటకు రాకముందే మంటలు వేగంగా వ్యాపించాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇంట్లో ఉన్న తొమ్మిది మంది బయటకు రాలేకపోయారు. అగ్నికి ఆహుతైన వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో తొమ్మిది మంది చనిపోవడంతో కుటుంబసభ్యులు, స్థానికులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు శ్రమించారు. 14 ఫైర్ ఇంజిన్లతో సిబ్బంది అక్కడికి చేరుకుని రెండు గంటలపాటు కష్టపడి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే భారీ నష్టం వాటిల్లింది. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

చైతన్యరథం

# ఇరాన్ 14 కొత్త ప్రతిపాదనలు





ఇరాన్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికాకు ఇరాన్ 14 పాయింట్లతో కూడిన ఓ ప్రతిపాదనను తాజాగా పంపింది. పాకిస్థాన్ ద్వారా ఈ ప్రతిపాదనను అమెరికాకు పంపించినట్టు తాజాగా ఇరాన్ ప్రభుత్వ మీడియా ధ్రువీకరించింది. ఈ ప్రతిపాదనలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌కు అమెరికా 9 పాయింట్లతో ఓ ప్రతిపాదనను పంపించింది. దానికి ప్రతిస్పందనగా ఇరాన్ కూడా అమెరికాకు 14 పాయింట్లతో కూడిన ప్రతిపాదనను పంపించింది. లెబనాన్‌పై దాడులతో సహా అన్ని విధాలుగా యుద్ధాన్ని ముగించాలని, తమపై మళ్లీ దాడులు చేయకుండా భద్రతా హామీలు ఇవ్వాలని, సరిహద్దు ప్రాంతాల నుంచి అమెరికా తన బలగాలను ఉపసంహరించుకోవాలని, వివిధ దేశాల్లో స్తంభింపజేసిన తమ ఆస్తులను విడుదల చేయాలని, తమపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, హోర్ముజ్ జలసంధిలో కొనసాగుతున్న దిగ్బంధనాన్ని ఎత్తివేయాలని, యుద్ధం వల్ల సంభవించిన నష్టానికి పరిహారం చెల్లించాలని ఇరాన్ కోరింది. కాగా, ఇరాన్ పంపిన తాజా ప్రతిపాదనలను త్వరలోనే తాను సమీక్షిస్తానని ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. అయితే గత 47 ఏళ్లుగా ప్రపంచానికి, మానవాళికి కలిగించిన నష్టానికి ఇరాన్ ఇంకా తగిన మూల్యం చెల్లించుకోలేదన్నారు. కాబట్టి ఈ ప్రణాళిక తాను ఆమోదించే విధంగా ఉంటుందని అనుకోవడం లేదన్నారు. కాగా, ఈ ప్రతిపాదనలపై అమెరికా స్పందన గురించి ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

# డచ్ యువరాణుల హత్యకు కుట్ర

## బయటపడిన నాజీ తరహా ప్లాన్



నెదర్లాండ్స్‌లో డచ్ రాజ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని పన్నిన భయానక కుట్రలో కీలక విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. సింహాసన వారసురాలు క్యాథరీనా అమాలియా, ఆమె చెల్లెలు యువ రాణి అలెక్సియాలను హత్య చేసేందుకు ఓ వ్యక్తి ప్రణాళిక రచించాడు. 33 ఏళ్ల ఆ అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన ఫిబ్రవరిలోనే జరిగినప్పటికీ, విచారణలో భాగంగా కీలక వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. హేగ్‌లో నివసిస్తున్న ఆ అనుమానితుడు నాజీ భావజాలంతో ఈ హత్యలకు కుట్ర పన్నాడని పోలీసులు తెలిపారు. అతడి నుంచి పోలీసులు రెండు గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిపై 'అలెక్సియా', 'మొస్సాద్', 'సీగ్ హైల్' వంటి నాజీ నినాదాలు ఉన్నాయి. అలాగే అతడి దగ్గర ఉన్న ఓ పేపర్‌పై 'అమాలియా', 'అలెక్సియా', 'బ్లడ్‌బాత్' వంటి పదాలు రాసి ఉన్నాయి. అతడు ఒక పెద్ద హింసాత్మక దాడికి సిద్ధమయ్యాడనే విషయాన్ని ఈ ఆధారాలు వెల్లడిస్తున్నాయి. పోలీసులు ఇప్పటివరకు ఈ కుట్ర వెనుక అసలు ఉద్దేశాన్ని స్పష్టంగా వెల్లడించకపోయినా, డచ్ రాజ కుటుంబాన్ని ఒక వ్యక్తి నేరుగా లక్ష్యంగా చేసుకోవడం మాత్రం అలజడి రేపుతోంది. డచ్ సింహాసనానికి అమాలియా వారసురాలు కాగా, అలెక్సియా ఆమె తర్వాతి స్థానంలో ఉన్నారు. అమాలియాకు గతంలో కూడా ఇలాంటి భద్రతా పరమైన సమస్యలు ఎదురయ్యాయి. 2020లో ఆమెను చంపేస్తామంటూ హింసాత్మక బెదిరింపులు వచ్చాయి. 2022లో డ్రగ్ గ్యాంగ్‌ల నుంచి కిడ్నాప్ ముప్పు ఉన్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. రాజ కుటుంబ సభ్యుల రక్షణకు అదనపు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అయినప్పటికీ రాజ కుటుంబసభ్యులు 'కింగ్స్ డే' వేడుకల్లో పాల్గొని ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించారు.

# పశ్చిమాసియా మిత్రులకు అమెరికా ఆయుధాలు

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలోని తన మిత్రదేశాలకు అమెరికా భారీ గా ఆయుధాలు విక్రయించడానికి రంగం సిద్ధం చేసింది. ఇజ్రాయెల్, కువైట్, ఖతార్, యూఏఈలకు 8.6 బిలియన్ డాలర్ల(సుమారు రూ.81 వేల కోట్లు) విలువైన ఆయుధాల విక్రయాలకు ఆమోదం తెలుపుతున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ చెప్పింది. ఈ ఆయుధాల విక్రయ ప్రతిపాదన కోసం అమెరికా ప్రభుత్వం కాంగ్రెస్ సమీక్షను కూడా బైపాస్ చేసింది.



# వెంటనే ఖాళీ చేయండి

## దక్షిణ లెబనాన్ వాసులకు ఇజ్రాయెల్ వార్నింగ్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇప్పట్లో చల్లబడేలా కనబడడం లేదు. లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య కూడా కాల్పుల విరమణ ఒప్పం దం కుదిరినప్పటికీ ఇరు పక్షాలూ దాడులు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. తాజాగా దక్షిణ లెబనాన్ ప్రజలకు ఇజ్రాయెల్ ఓ అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. వీలైనంత త్వరగా ఇళ్లు ఖాళీ చేసి వెళ్లాలని సూచించింది. దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో తీవ్ర వైమానిక దాడులు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక పౌరులు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. రాకెట్లు, డ్రోన్లతో హెజ్‌బొల్లా దాడులు చేస్తుండగా, ఇజ్రాయెల్ ప్రతిదాడులతో ముందుకు సాగుతోంది. దక్షిణ లెబనాన్ ప్రాంతంలో ఇప్పటికే పలుచోట్ల భారీ పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఇజ్రాయెల్ దాడుల కారణంగా దక్షిణ లెబనాన్ వాసుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయి. ఇప్పటికే కొందరు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం.

ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ తాజా గా హెచ్చరికలు జారీ చేసింది. దాడులు జరుగుతున్న ప్రాంతానికి కిలోమీటర్ అవతలకు వెళ్లాలని సూచించింది. ఆదివారం తెల్లవారుజామున లెబనాన్‌లోని వివిధ ప్రాంతాల్లో హెజ్‌బొల్లాకు చెందిన 50కి పైగా మౌలిక సదుపాయాల కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ వైమానిక దాడులు నిర్వహించింది.

### ఇరాన్ మళ్లీ 'దురుసుగా ప్రవర్తిస్తే'

## సైనిక దాడులు చేస్తాం: ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్ డీసీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తాజా హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ ఇరాన్ మళ్లీ 'దురుసుగా ప్రవర్తిస్తే' లేదా అమెరికా ప్రయోజనాలకు విఘాతం కలిగించే పనులు చేస్తే, ఆ దేశంపై తిరిగి సైనిక దాడులు ప్రారంభించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్, ఇరాన్‌తో చర్చలు జరుగుతున్న ప్పటికీ సైనిక చర్య అనే ఆప్షన్ ఇంకా పక్కకు వెళ్లలేదని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై దాడుల గురించి అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ, 'ఒకవేళ వారు తప్పుగా ప్రవర్తిస్తే, కచ్చితంగా దాడులు జరిగే అవకాశం ఉంది. ఏం జరుగుతుందో వేచి చూద్దాం' అని పేర్కొన్నా రు. ఇరాన్ వద్ద మిగిలి ఉన్న దాదాపు 15 శాతం క్షిపణి తయారీ సామర్థ్యాన్ని కూడా తుడిచిపెట్టాలని తాను భావిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో 85 శాతం ఇరాన్ సామర్థ్యం ధ్వంసమైందని ఆయన చెప్పుకొచ్చారు. యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్ పంపిన కొత్త ప్రతిపాదనలపై ట్రంప్ పెదవి విరిచారు. 'వారు ఒప్పందం చేసుకోవాలని అనుకుంటున్నారు, కానీ అది నాకు సంతృప్తికరంగా లేదు. గత 47 ఏళ్లుగా ప్రపంచానికి వారు చేసిన దానికి ఇంకా సరైన మూల్యం చెల్లించలేదు' అని ట్రూత్ సోషల్ వేదికగా కూడా విమర్శించారు.

# హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ భీకర దాడి

**- 50 కీలక స్థావరాలు ధ్వంసం**

జెరూసలేం(ఇజ్రాయెల్): లెబనాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థపై ఇజ్రాయెల్ సైన్యం దాడులను మరింత తీవ్రతరం చేసింది. ఆదివారం తెల్లవారుజామున లెబనాన్‌లోని వివిధ ప్రాంతాల్లో హెజ్‌బొల్లాకు చెందిన 50కి పైగా మౌలిక సదుపాయాల కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ వైమానిక దాడులు నిర్వహించింది. దక్షిణ లెబనాన్, బెకా లోయలోని హెజ్‌బొల్లా ఆయుధ గిడ్డంగులు, కమాండ్ సెంటర్లు, క్షిపణి ప్రయోగ కేంద్రాలపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. హెజ్‌బొల్లా.. ఇజ్రాయెల్ భూభాగంపైకి దాడులు చేసేందుకు సిద్ధమవుతోందన్న పక్కా సమాచారంతోనే ఈ 'ప్రివెంటివ్ స్ట్రైక్స్' (ముందస్తు దాడులు) చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెల్లడించాయి. ఇలా ఉండగా గత కొద్దిరోజులుగా ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. హెజ్‌బొల్లా నిరంతరం ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతాలపైకి రాకెట్లతో దాడులు చేస్తోంది. దీనికి ప్రతిచర్యగా ఇజ్రాయెల్ 'ఆపరేషన్ నార్తన్ షీల్డ్' తరహాలో తన దాడులను కొనసాగిస్తోంది. తమ దేశ పౌరుల రక్షణే తమకు ప్రథమ ప్రాధాన్యమని, హెజ్‌బొల్లా ముప్పు పూర్తిగా తొలగిపోయే వరకు దాడులు ఆపబోమని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం స్పష్టం చేసింది. సరిహద్దులో నివసించే వేలాది మంది ఇజ్రాయెల్ ప్రజలు సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునే వరకు ఈ పోరాటం సాగుతుందని పేర్కొంది. కాగా, హెజ్‌బొల్లా మీద ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 41 మంది మరణించారని సమాచారం. దీంతో లెబనాన్‌లో మొత్తం మరణాల సంఖ్య 2,000 మార్కును దాటింది. లెబనాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న హెజ్‌బొల్లాపై ఇది వరకు కూడా దాడులు చేసింది.





## సన్‌రైజర్స్ హైదరాబాద్ 165 ఆలౌట్

హైదరాబాద్: ఐపీఎల్ 2026లో భాగంగా ఉప్పల్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడుతు న్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లు తడబడ్డారు. 19 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌట్ అయ్యారు. కేకేఆర్‌కు 166 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. కేకేఆర్ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేసి సన్‌రైజర్స్ బ్యాటర్లను కట్టడి చేశారు. హైద రాబాద్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్(61) హాఫ్ సెంచరీ చేశాడు. అతడు మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. ట్రావిస్ హెడ్(61; 28 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఇషాన్ కిషన్(42; 29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. అభిషేక్ శర్మ(15), క్లాసెన్(11), స్మరన్ రవిచం ద్రన్(4), అనికేత్ వర్మ(6), సలీల్ అరోరా(2), ప్యాట్ కమిన్స్(10), శివాంగ్ కుమార్(1), హర్షల్ పటేల్(6) స్వల్ప పరుగులకే పెవిలియన్ చేరారు. ఎషాన్ మలింగ(2౦) నాటౌట్‌గా నిలిచాడు. కేకేఆర్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 3, సునీల్ నరైన్ 2, కార్తిక్ త్యాగి 2, వైభవ్ అరోరా 1, గ్రీన్ 1, అనుకుల్ రాయ్ ఒక వికెట్ పడగొట్టారు.

## మిట్టల్ చేతికి రాజస్థాన్ రాయల్స్




రాజస్థాన్: ఐపీఎల్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోన్న వేళ.. ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రముఖ ఫ్రాంఛైజీ రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యంలో భారీ మార్పులు జరిగాయి. ఆ ఫ్రాంచై జీని ప్రముఖ పారిశ్రామిక వేత్త లక్ష్మీ నివాస్ మిట్టల్, ఆదిత్య మిట్టల్, అదార్ పూనావాలా సొంతం చేసుకున్నారు. ఇంతకుముం దు ఆర్ఆర్ కోసం బిడ్ వేసిన సోమాని కన్సార్టియం నిధులను సమీకరించుకోవడంలో విఫలం కావడంతో పోటీ నుంచి వైదొలి గింది. దీంతో రూ.15,600కోట్లతో మిట్టల్-పూనావాలా, మనోజ్ బదాలేతో కూడాన కన్సార్టియం బిడ్ వేసి ఆర్ఆర్ ఫ్రాంచైజీని దక్కించు కుంది. అయితే ఇందులోనే రాజస్థాన్ రాయల్స్, పార్ల్ రాయల్స్,బార్బడోస్ రాయల్స్ కలిసి ఉంటాయి. అయితే ఈ బిడ్‌లో మిట్టల్ కుటుంబానికి 75శాతం, పూనావాలా 18శాతం, మిగతా ఏడు శాతం మనోజ్ బదాలేతోపాటు ఇతర ఇన్వెస్టర్లకు వాటాలు ఉన్నా యి. ఈ డీల్ మూడో త్రైమాసికం నాటికి పూర్తి కానుంది. బీసీసీఐ,సీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్, ఇతరసంస్థల ఆమోదాలతో ప్రక్రియ పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో మిట్టల్ ఫ్యామిలీ ఓ ప్రకటనను జారీ చేసింది. 'మనోజ్ బదాలే,ఆయన కన్సార్టియం నుం చి అదార్ పూనావాలా భాగస్వామ్యంతో రాజస్థాన్ రాయల్స్‌ను కొనుగోలు చేయడానికి నిర్దిష్ట ఒప్పందం కుదిరినట్లు లక్ష్మీ నివాస్ మిట్టల్, ఆదిత్య మిట్టల్ వెల్లడించారు. బదాలే మద్దతు కొనసాగుతుంది' అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నాకు ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

## భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్

ఢిల్లీ: భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మరోసారి వార్తల్లో నిలిచా రు. మరికొద్ది రోజుల్లో ఉత్తర్‌ప్ర దేశ్‌లోని గోండాలో నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరగనుంది. ఈ నేపథ్యంలో వినేశ్ చేసిన వ్యాఖ్యలు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. తన రీఎంట్రీని ఉద్దేశపూర్వకం గానే అడ్డుకుంటున్నారంటూ రెజ్లింగ్ సమాఖ్యపై ఇటీవలే వినేశ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. గోండాలో జరగబోయే టోర్నమెంట్‌లో తనకు గానీ, తన జట్టు సభ్యులకు గానీ ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దానికి భారత ప్రభుత్వ మే బాధ్యత వహించాల్సి వస్తుందని వినేశ్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ చీఫ్, బీజేపీ నేత బ్రిజ్‌భూషణ్‌పై వినేశ్ మరోసారి పరోక్షంగా ఆరోపణలు చేశారు. 'నాకు ఎలాంటి ప్రత్యేక సదుపాయాలు అవసరం లేదు. మైదానంలో ప్లేయర్లు పడిన కష్టానికి తగ్గ ఫలితాలు రావాలి. నా రీఎంట్రీ ఈవెంట్‌లో పక్షపాతపూరితమైన అంపైరింగ్ కూడా ఉండే



అవకాశం ఉంది. ఎందుకంటే ఈ టోర్నీ జరిగే గోండా ప్రాంతంపై బ్రిజ్‌భూషణ్ ప్రభావం ఉంది. ఆయన తన సన్నిహితుల ద్వారా ఈ పోటీ ఫలితా లను ప్రభావితం చేస్తారని నా అనుమానం. బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వైధింపుల కేసు నమోదు చేసిన ఆరుగురు మహిళల్లో నేను కూడా ఉన్నాను. అతడి వల్ల ఇప్పటికే మేం చాలా నష్టపోయాం. ఇలాంటి పరిస్థితుల్లో మహిళా క్రీడాకారులు పోటీలో పాల్గొన డం ఎంత కష్టమో చెబితే అర్థం కాదు. దేశం నుంచి వచ్చే ఒత్తిడి ఒకవైపు ఉంటే.. ఇలాంటి వాతావరణం వల్ల మానసికంగా మరింత భారం పడుతుంది. టోర్నమెంట్‌లో పారదర్శకతను నిర్ధా రించడానికి మీడియా, క్రీడా వర్గాలు వేదిక వద్ద ఉండాలని కోరుకుంటున్నాను' అని వినేశ్ వెల్లడిం చారు. గోండాలో జరగనున్న టోర్నమెంట్‌లో వినేశ్ 57 కేజీల విభాగంలో పోటీ పడనున్నారు. 2026 ఆసియా క్రీడల్లో భారత్ తరఫున పోటీ చేయడానికి రెజ్లర్ల ఎంపికకు భారత రెజ్లింగ్ సమాఖ్య నిర్వహిం చే ఈ టోర్నీ కీలకం కానుంది. ఇదిలా ఉండగా, పారిస్ ఒలింపిక్స్ 2024 తర్వాత దాదాపు 18 నెలలు విరామం తీసుకున్న వినేశ్.. ఆసియా గోల్డ్ లక్ష్యంగా సిద్ధమవుతున్నారు.

# ఓటమిలోనూ ముంబై ఇండియన్స్ ప్రపంచ రికార్డ్

ముంబై: ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన చాలా దారుణంగా ఉంది. ఇప్పటి వరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో ఏడు పరాజయాలతో ప్లేఆఫ్ ఆశలను సంక్లిష్టం చేసుకుంది. శనివారం చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండి యన్స్ 8వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. ఘోర పరాజయంలోనూ ముంబై ఇండియన్స్ ఓ భారీ రికార్డును నమోదు చేసింది. టీ20 క్రికెట్ చరిత్రలో 50వేల పరుగులు పూర్తి చేసిన తొలి జట్టుగా ముంబై ఇండియన్స్ చరిత్ర సృష్టించింది. చెన్నైతో మ్యాచ్‌కు ముందు 50వేల పరుగుల మైలురాయిని అందుకోవడానికి ముంబై ఇండియన్స్‌కు 114 పరుగులు కావాల్సి ఉంది. అయితే ముంబై ఇన్నింగ్స్ 15వ ఓవర్లో ఆ మైలురాయిని అందుకుంది. ముంబై ఇండియన్స్‌కు ఇది 308వ టీ20 మ్యాచ్ కావడం విశేషం.ఇప్పటి వరకు ముంబై జట్టు 286 ఐపీఎల్ మ్యాచ్‌లు, 22 ఛాంపియన్స్ లీగ్ మ్యాచులు ఆడింది. ఇక టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన జట్ల జాబితాలో ముంబై తర్వాత ఇంగ్లండ్‌కు చెందిన సోమర్‌సెట్(48,244 పరుగులు), ఆర్సీబీ (47,304 పరుగులు), చెన్నై సూపర్ కింగ్స్(46,438 పరుగులు) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. నిన్నటి మ్యాచ్




ద్వారా ప్రపంచ రికార్డు సాధించినప్పటికీ మ్యాచ్ ఫలితం మాత్రం ముంబై జట్టుకు చేదు అనుభవం మిగిల్చింది. ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో రోహిత్ శర్మ (6,286 పరుగులు) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో సూర్య కుమార్ యాదవ్ (3,933), కీరన్ పొలార్డ్ (3,915) ఉన్నారు. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 18.1 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (67 నాటౌట్), కార్తిక్ శర్మ (54 నాటౌట్) సీఎస్‌కేను గెలిపించారు. పాయింట్ల పట్టికలో సీఎస్కే 8 పాయింట్లతో ఆరో స్థానంలో ఉండగా.. ముంబై ఇండియన్స్ 4 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది.

## ధోనిలా 'గన్‌షాట్' సంబరాలు అనుకున్నా



చెన్నై: ఐపీఎల్ 2026లో భాగంగా శనివారం ముంబై ఇండియన్స్‌తో చెపాక్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన సీఎస్కే బ్యాటర్ కార్తిక్‌శర్మ.. ఐపీఎల్ కెరీర్‌లో తొలి హాఫ్ సెంచరీని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే.అర్ధ శతకం పూర్తియ్యాక 'గన్‌షాట్' సంబరాలు చేసు కున్నాడు.దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎందుకంటే.. ఇంతకుముందు ఎంఎస్ ధోని టీమిండియా తరఫున తనకెరీర్ తొలి నాళ్లలో ఓఅద్భుత ఇన్నింగ్స్ ఆడాక ఇలాగే సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఇప్పుడు కార్తిక్ శర్మ ధోని ఫార్ములాను రీక్రియేట్ చేశాడు. అయితే అలా చేయడానికి గలకారణాలను కార్తిక్‌శర్మ మ్యాచ్అనంతరంవెల్లడించాడు. 'నేనేమీ ప్రత్యేకంగాఆడలేదు.చివరి వరకూ క్రీజులో ఉండాలనే లక్ష్యంతోనే ఆడాను. మ్యాచ్‌ను ఫినిష్ చేసి జట్టును గెలిపించ డమే నా పని.రుతురాజ్ కూడా ఇదే మాట చెప్పాడు.స్వేచ్ఛగా ఆడమని సలహా ఇచ్చా డు. అంతకంటే ఏమీ చెప్పలేదు. క్రీజులోకి వెళ్లిన తర్వాత ప్లాన్ ప్రకారం ఆడా. జట్టు విజయంలో భాగస్వామిగాఉండటం సంతో షంగా అనిపించింది. పిచ్ చాలా మంద కొండిగా ఉంది.స్పిన్నర్లకు గ్రిప్ దొరికింది. పరిస్థితులను అలవర్చుకుని ఆడేందుకు ప్రయత్నించా. నేను కొట్టిన ప్రతి బౌండరీ నాకు ఫేవరెట్.హాఫ్ సెంచరీచేసిన తర్వాత గన్‌షాట్ సెలబ్రేషన్స్ చేసుకోవాలని ముం దే ప్లాన్‌చేసుకున్నా. ఎందుకంటే నాకు ఇది ఐపీఎల్ కెరీర్‌లోనే తొలి హాఫ్ సెంచరీ. ఇందులో ఎలాంటి సందేశంలేదు. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా మా కుటుంబ సభ్యులెవరూ చూడలేదు. ఇంట్లోనే టీవీలో వీక్షించారు' అని కార్తిక్ శర్మ వెల్లడించాడు.

## సెమీఫైనల్లో భారత్ ఓటమి

### థామస్ కప్‌లో కాంస్యంతో సరి

డెన్మార్క్: డెన్మార్క్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక థామస్ కప్-2026 సెమీఫైనల్లో భారత్‌కు నిరాశ ఎదురైంది. మరోసారి ఫైనల్ చేరాలనే భారత్ ఆశలు ఫలించలేదు. ఫ్రాన్స్‌తో జరిగిన కీలక పోరులో భారత్ 0-3 తేడాతో ఓటమి పాలైంది. ఈ ఓటమి కారణంగా భారత్ కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సెమీఫైనల్ ముందు వరకూ అద్భుత ప్రదర్శన చేసిన భారత జట్టు, ఈ మ్యాచ్‌లో మాత్రం ఫ్రాన్స్ ముందు తేలి పోయింది. స్టార్ ఆటగాడు లక్ష్య సేన్‌కు గాయం కావడం భారత్ అవకాశాలను దెబ్బతీసింది. మరో స్టార్ షట్లర్ ఆయుష్ శెట్టి



నిరాశపరిచాడు. మొదటి మ్యాచ్‌లో ఆయుష్ ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టో పోపోవ్ చేతిలో 11-21, 9-21 తేడాతో ఓడిపోయాడు. తర్వాతి మ్యాచ్‌లో కిదాంబి శ్రీకాంత్ బాగా పోటీ ఇచ్చినప్పటికీ, అలెక్స్ లానియర్‌పై 16-21, 18-21తో పరాజయం పాలయ్యాడు. ఇక, మూడో మ్యాచ్‌లో హెచ్ఎస్ ప్రణయ్ కూడా టోమా జూనియర్ పోపోవ్ చేతిలో పరాజయం పాలయ్యాడు. దీంతో మ్యాచ్ ఫ్రాన్స్ ఖాతాలోకి వెళ్లిపోయింది. భారత జట్టుకు ప్రధాన బలం అయిన లక్ష్య సేన్ గాయం కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమవ్వడం పెద్ద ఎదురుదెబ్బ. అతడి స్థానంలో మార్పులు చేయాల్సి రావడంతో జట్టు సమ తుల్యత దెబ్బతింది. 2022లో ఈ టోర్నీ విజేతగా నిలిచిన భారత్ ఈ సారి కూడా టైటిల్ ఆశలతో బరిలోకి దిగింది. అయితే సెమీఫైనల్ దశలోనే ఆగిపోయి కాంస్య పతకంతో సరిపెట్టుకుంది.

చైతన్య రథం
సినిమా
సోమవారం 4 మే 2026




# ‘వారణాసి’కి వాటర్ కష్టాలు

## మహేష్ సినిమాకు ప్రభుత్వం షాక్!

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్‌బాబు కాంబినేషన్ లో రూపుదిద్దుకుంటోన్న ‘వారణాసి’ చిత్ర షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. గగన్‌పహాడ్ ప్రాంతంలో ఒక భారీ సెట్‌ను నిర్మించి అందులో అత్యంత క్లిష్టమైన అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించాలని చిత్ర బృందం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈక్రమంలోనే సుమారు 15లక్షల లీటర్ల నీటి అవసరం పడటంతో సరఫరా కోసం మేకర్స్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజీ బోర్డ్ (HMWSSB) అధికారులను సంప్రదించారు. 10,000 లీటర్ల సామర్థ్యం కలిగిన 150 ట్యాంకర్లను కేటాయించాలని వారు కోరారు. అయితే చిత్ర బృందం చేసిన ఈ అభ్యర్థనను అధికారులు సున్నితంగా తిరస్కరించారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఎండలు మండు తుండటంతోపాటు వేసవి తాపం కార ణంగా నగరవ్యాప్తంగా తాగునీటి డిమాండ్ విపరీతంగా పెరిగింది. సామాన్య ప్రజల నిత్యావసరాలకే ట్యాంకర్ల కొరత ఉన్న తరుణంలో, కేవలం ఒక సినిమా షూటింగ్ కోసం ఇంత పెద్ద మొత్తంలో నీటిని మళ్లించడం సాధ్యం కాదని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఎప్పుడూ ప్రజల అవసరాలకే ఉంటుందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు వివరించారు. ఈ అంశం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వర్గం వారు చిత్ర బృందం తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎంగా బాలయ్య..

# బాక్సాఫీస్ షేక్ ఖాయం!



‘గాడ్ ఆఫ్ మాసెస్’ బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో ఓ మూవీ రానున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చింది. అయితే, ఈ చిత్రానికి సంబంధించి వస్తున్న లీకులు మాస్ ఆడియన్స్‌కు ఊపిరి సలపనివ్వడం లేదు. బాలయ్య బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను కొరటాల సిద్ధం చేశారనే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. కొరటాల శివ తన చిత్రాల్లో కేవలం కమర్షియల్ హంగులకే పరిమితం కాకుండా, ఒక బలమైన సామాజిక బాధ్యతను కూడా జోడిస్తారనే విషయం తెలిసిందే. ఆయన సినిమాల్లోని హీరోల పాత్రలు ఎంతో హుందాగా, గంభీరంగా ఉంటూనే వ్యవస్థను ప్రశ్నించే విధంగా ఉంటాయి. ఈ క్రమంలోనే బాలకృష్ణ కోసం ఆయన ఒక పవర్‌ఫుల్ పొలిటికల్ డ్రామాను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. నందమూరి బాలకృష్ణ మార్క్ మాస్ ఎలివేషన్లకు, కొరటాల మార్క్ సందేశం తోడైతే అది వెండితెరపై ఒక అద్భుతం కాబోతోందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సినిమాలో బాలయ్య ఒక శక్తివం తమైన ముఖ్యమంత్రి పాత్రలో కనిపిస్తారనే లీక్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గతంలో ‘భరత్ అనే నేను’ చిత్రంలో మహేష్ బాబును సాఫ్ట్ అండ్ పవర్‌ఫుల్ సీఎంగా చూపించిన కొరటాల, ఇప్పుడు బాలయ్య కోసం ఆ పాత్రను మరింత మాస్ అండ్ అగ్రెసివ్‌గా తీర్చిదిద్దినట్లు సమాచారం. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌పై ఉన్న ‘పవర్ మీట్స్ పర్పస్’, ‘మాస్ బికమ్స్ ఏ మూవ్‌మెంట్’ అనే ట్యాగ్‌లైన్ చూస్తుంటే, కేవలం రాజకీయం మాత్రమే కాకుండా ఒక గొప్ప ఆశయం కోసం చేసే పోరాటంగా ఈ చిత్రం ఉండబోతోందని అర్థమవుతోంది. రాజకీయ నేపథ్యంలో బాలకృష్ణ చెప్పే డైలాగులకు ఒక ప్రత్యేకమైన బేస్ ఉంటుంది. ఆయన గాంభీర్యం, డైలాగ్ డెలివరీ పొలిటికల్ పాత్రలకు ప్రాణం పోస్తాయి. ఈ కొత్త ప్రాజెక్ట్‌లో బాలయ్యను సీఎంగా చూడబోతున్నామనే వార్తతో అభిమానుల ఆనందానికి అవధులు లేవు. కొరటాల శివ మార్క్ మేకింగ్‌లో బాలయ్య బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ కలయిక టాలీవుడ్‌లో కొత్త రికార్డులను తిరగరాయడం తథ్యమనిపిస్తోంది. ప్రస్తుతం బాలకృష్ణ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఎన్‌బీకే111 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం పూర్తయిన వెంటనే కొరటాల శివ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. ‘దేవర’ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న కొరటాల శివ, ఈ సినిమాను కూడా అదే స్థాయిలో పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ చేస్తున్నట్లు సమాచా రం. యువసుధ ఆర్ట్స్, ఎస్ఎల్‌వీ సినిమాస్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రూ.120 కోట్ల డీల్.. ఇప్పుడు రూ.50 కోట్లు!

## దారుణంగా ‘జననాయగన్’ ఓటీటీ డీల్!



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన చివరి చిత్రంగా చెప్పుకోబడుతున్న ‘జననాయగన్’కు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. జనవరిలో సంక్రాంతికి రావాల్సిన ఈ సినిమా ఇంత వరకు విడుదలకు నోచుకోలేదు. సెన్సార్ ఇష్యూస్‌తో వాయిదా పడుతూ, కోర్టుల వరకు వెళ్లిన ఈ మూవీ రిలీజ్ కాంట్రవర్సీ గురించి అందరికీ తెలిసిందే. ఆ కాంట్రవర్సీని దాటుకుని విడుదలకు సిద్ధమైన తరుణంలో తమిళనాట ఎన్నికలు ఈ సినిమా విడుదలను ఆపేశాయి. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో, మరోసారి విడుదల ఆగిపోవడం, అదే టైమ్‌లో పైరసీ రూపంలో సినిమా సోషల్ మీడియాలో ప్రత్యక్షమవడం.. ఇలా ఏదో ఒక రూపంలో ‘జననాయకుడు’ వార్తలలో ఉంటూనే ఉంది. ఇప్పుడు ఓటీటీ రైట్స్ విషయంలో మరోసారి ఈ సినిమా వార్తలలో హైలెట్ అవుతోంది. పైరసీ సమయంలో పలువురు సెలబ్రిటీలు చిత్ర నిర్మాణ సంస్థకు అండగా నిలిచారు. ఆ పైరసీకి కారణమైన వారిని కూడా పోలీసులు పట్టుకున్నారు. ఇక ఎన్నికల ఫలితాల అనంతరం, మేకర్స్ రిలీజ్ డేట్‌ని ప్రకటించే అవకాశం ఉంది. ఓటీటీ రైట్స్ విషయానికి వస్తే, ఈ సినిమా అనుకున్నట్టుగా విడుదలై ఉంటే, ఓటీటీ రూపంలో దాదాపు రూ.120 కోట్లు వచ్చేవి.

అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ సంస్థ ఈ సినిమాను రూ.120 కోట్లకు కొనుగోలు చేసేందుకు డీల్ కుదుర్చుకున్నట్లుగా అప్పట్లో వార్తలు వచ్చాయి. కాంట్రవర్సీలలో చిక్కుకుని ఈ సినిమా విడుదల ఆలస్యం కావడంతో, అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ డీల్‌ను వదిలేసుకున్నారట. ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ ప్లేస్‌లో జీ5 (వవ5) ఈ సినిమా రైట్స్ కోసం ప్రయత్నిస్తున్నట్లుగా టాక్ నడు స్తోంది. అయితే మొదట రూ.120 కోట్లకు వచ్చిన డీల్.. ఇప్పుడు రూ.50 కోట్లకి పడిపోవడంతో.. చిత్ర నిర్మాతకు మరో ఎదురు దెబ్బ తగిలినట్లయింది. కాకపోతే.. ఇంకా డీల్ పూర్తి కాలేదని, ప్రస్తుతం చర్చలు నడుస్తున్నాయని, త్వరలోనే ఈ రైట్స్ విషయం లో ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. చూద్దాం.. ఫైనల్‌గా ఈ మూవీ ఓటీటీ రైట్స్‌ను ఎవరు, ఎంతకి కొనుగోలు చేస్తారో?

# డ్యాన్స్ ఫ్లోర్ దద్దరిల్లే అప్‌డేట్

### *ఎన్టీఆర్ సినిమాలో*

### *బాలీవుడ్ భామ ఐటమ్ సాంగ్?*

యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలయికలో రూపుదిద్దుకుంటోన్న సినిమా కోసం సినీ ప్రియులతో పాటు తారక్ అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ‘డ్రాగన్’ అనే వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ తన కెరీర్‌లోనే ఒక మాస్టర్ పీస్‌గా మలచాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఇందుకోసం ఆయన స్క్రిప్ట్ పనులకే సుదీర్ఘ సమయం కేటాయించడం విశేషం. ఇప్పటివరకు వచ్చిన ప్రశాంత్ నీల్ సినిమాలన్నింటి కంటే ఈ చిత్రం విజువల్స్ పరంగా, మేకింగ్ పరంగా సరికొత్త రికార్డులను సృష్టిస్తుందని సినీ వర్గాలు బలంగా నమ్ముతున్నా యి. ఈ సినిమా గురించిన లేటెస్ట్ అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవు తోంది. ఎన్టీఆర్ మాస్ ఇమేజ్‌కు, ఆయన అద్భుతమైన డాన్స్ స్కిల్స్‌కు తగ్గట్టుగా సినిమాలో ఒక హై-వోల్టేజ్ ఐటెం సాంగ్‌ను ప్లాన్ చేస్తున్నారట. ఈ స్పెషల్ సాంగ్‌లో తారక్‌తో కలిసి స్టెప్పు లు వేయడానికి ఒక టాప్ బాలీ వుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్ర బృందం సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ స్టార్ హీరోయిన్ ఎవరనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉన్నప్పటికీ, ఈ వార్త తెలిసిన అభిమానులు మాత్రం ఆ డ్యాన్స్ ఫ్లోర్ షేక్ అవ్వడం ఖాయమని ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో కాస్టింగ్ కూడా అంతే పవర్‌ఫుల్‌గా ఉంది. కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ ఒక కీలక పాత్రలో మెరవబోతున్నారు. అనిల్ కపూర్ పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని సమాచారం. ఇక ‘కెజియఫ్’ ఫేమ్ రవి బస్రూర్ తన సంగీతంతో ఈ సినిమాను మరో



లెవల్‌కు తీసుకెళ్లబోతున్నారు. ప్రతి సీన్ ఎలివేషన్ బాక్సాఫీస్ దగ్గర పూనకాలు తెప్పించేలా ఉండబోతోందని తెలుస్తోంది.

మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా నిలిచిపోయేలా ప్రశాంత్ నీల్ ఈ ప్రాజెక్ట్‌ను డిజైన్ చేస్తున్నారు. కేవలం ఎలివేషన్లే కాకుండా,కథలో ఉండే ఎమోషన్ కూడా ప్రేక్షకులను కట్టిపడేస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. వచ్చే ఏడాది జూన్ 11న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్ల లో గ్రాండ్‌గా విడుదల కానుంది. పాన్-ఇండియా స్థాయిలో వస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల సునామీ సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. మరి ప్రశాంత్ నీల్ ఎలివేషన్స్, ఎన్టీఆర్ ఊరమాస్ యాక్షన్ తోడైతే థియేటర్లలో ఏ స్థాయి సంచలనం నమోదు అవుతుందో చూడాలి.